Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 193 విశాఖపట్నం, 14 మే 2025 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేఖరులు కావలెను
రాజమండ్రి, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 9100986584, 9553574250



## హైదరాబాద్ అందాలకు సుందరీమణుల ఫిదా

మిస్ వరల్డ్‌లో పాల్గొనడానికి వచ్చిన కంటెస్టర్లు మంగళవారం సాయంత్రం ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ చేశారు. సుందరీమణులకు పాత బస్తీలో పాపులర్ అయిన మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలికారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా ఫొటోషుట్ నిర్వహించారు. కంటెస్టెంట్స్ బృందం సోమవారం నల్గొండ జిల్లా బుద్ధ వనాన్ని సందర్శించింది.


7 లో



## అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు

**దిల్లీ :** గ్రీష్మంతో మాడుతున్న దేశానికి చల్లని కబరు వచ్చేసింది. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతానికి చేరినట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. రుతు పవనాల ఆగమనం దృష్ట్యా గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో ...(మిగతా 2లో)

# శత్రువుల వెన్నులో వణుకు పుట్టించాం



☞ సిందూరం తుడిచినవాని నట్టింటికి వెళ్లి నాశనం చేశాం

☞ ఎయిర్‌బేస్‌లో ప్రధాని మోదీ ఉద్వేగపూరిత ప్రసంగం



**ఆదంపూర్ :** 'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన సందర్భంగా జవాన్లను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. భారత్ మాతాకీ జై అంటూ ప్రసంగం ప్రారంభించారు.


"ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మారుమోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. మీ పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం" అని ప్రధాని ఉద్వేగపూరిత మిగతా 2లో

## 'ఆపరేషన్ సిందూర్'పై 70 దేశాల దౌత్యాధికారులకు బ్రీఫింగ్



**దిల్లీ :** పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాల లక్ష్యంగా మన సైన్యం ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. దీని గురించి రక్షణ నిఘా సంస్థ డీజీ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల దౌత్యాధికారులకు వివరించారు. లక్ష్యాల ఎంపిక ప్రక్రియ, భారత శక్తిసామర్థ్యాల ప్రదర్శన తదితర అంశాలను తెలియజేశారు. భారత్‌కు వ్యతిరేకంగా ప్రత్యర్థులు చేసిన తప్పుడు ప్రచారాన్ని, దానివల్ల ప్రాంతీయ స్థిరత్వంపై గల ప్రభావాన్ని విశదీకరించారు. అలాగే ఆ తప్పుడు సమాచారాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న తీరును వెల్లడించారు. ఉగ్ర ముఠాలకు అండగా ఉంటూ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. 'ఆపరేషన్ సిందూర్'తో శత్రుదేశాన్ని అన్నివిధాలుగా దెబ్బతీసిన న్యూదిల్లీ.. ఇప్పుడు పాకిస్తాన్ పై ద్వైపాక్షికంగా ...(మిగతా 2లో)

## ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ నిలిపివేత




**అమరావతి, విశాఖ సమాచారం:** దిల్లీలోని ఏపీ భవన్ ప్రాంగణంలో ఆక్రమణల తొలగింపు అంశంపై అధికారులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 0.37 ఎకరాల్లో ఆక్రమణలను అధికారులు గుర్తించారు. రెండు ప్రార్థనా మందిరాలు ఉన్నాయని.. వాటిని తొలగించాల్సి ఉందని సీఎం దృష్టికి వారు తీసుకెళ్లారు. ప్రార్థనా మందిరాల తొలగింపుపై సంయమనం పాటించాలని.. ప్రజల ...(మిగతా 2లో)



## సీబీఎస్ఈ 10, 12 తరగతి ఫలితాలు విడుదల

**దిల్లీ:** దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 10, 12 తరగతుల ఫలితాలు వచ్చేశాయి. బోర్డు మంగళవారం ఈ రిజల్ట్స్ ప్రకటించింది. తొలుత 12వ తరగతి, ఆ తర్వాత 10వ తరగతి ఫలితాలను వెల్లడించింది. 10, 12వ తరగతుల ఫలితాల కోసం విద్యార్థులు తాము సాధించిన స్కోరును cbse.gov.in, cbseresults.nic.in వెబ్‌సైట్‌ల ద్వారా తెలుసుకోవచ్చు. రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. అలాగే, డిజీలాకర్, ఉమాంగ్ మొబైల్ యాప్‌ల ద్వారా కూడా రిజల్ట్స్ పొందొచ్చు. అత్యధిక ఉత్తీర్ణత విజయవాడలోనే.. 12వ తరగతిలో 83.39శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో బాలుర కంటే బాలికలే పైచేయి సాధించారు. అమ్మాయిల్లో 91.64శాతం, అబ్బాయిల్లో 85.70 శాతం మంది పాసయ్యారు. అత్యధికంగా విజయవాడలో 99.60శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆ తర్వాత తిరువనంత పురంలో 99.32 శాతం, బెంగళూరులో 95.95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా ప్రయాగ రాజ్‌లో 79.53శాతం మంది పాసయ్యారు. మన దేశంలో 7,842 కేంద్రాలు, మరో 26 దేశాల్లో నిర్వహించిన సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలకు దాదాపు 42లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 24.12 లక్షల మంది పదో తరగతి పరీక్షలు, 17.88లక్షల మంది 12వ తరగతి పరీక్షలు రాశారు. ...(మిగతా 2లో)

## మరింత ఆదాయానికి ప్రణాళికలు



### అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

### ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష

**అమరావతి, విశాఖ సమాచారం:** రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వృద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైన అధ్యయనం చేయాలని.. అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీ ఎత్తున పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖలవారి పురోగతిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ.. పన్ను ఆదాయం ఆ స్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలని.. పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బృందం ఉండాలని ముఖ్యమంత్రి ...(మిగతా 2లో)

## సౌదీకి చేరుకున్న ట్రంప్




### అమెరికా అధ్యక్షుడి పశ్చిమాసియా పర్యటన మొదలు

### అగ్ర దేశాధినేతకు ఖతార్ లగ్జరీ విమానం గిఫ్ట్!

**రియాద్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా మంగళవారం సౌదీ అరేబియాకు చేరుకొన్నారు. ఆయనకు యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ స్వాగతం పలికారు. ట్రంప్ రెండో సారి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన తొలి పెద్ద పర్యటన ఇదే. దీనిలో భాగంగా ఆయన సౌదీ, యూఏఈ, ఖతార్‌ను సందర్శించనున్నారు. మంగళవారం ఉదయం ఆయన విమానం రియాద్‌కు చేరుకొంది. ట్రంప్ వెంట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్, ఇంధనశాఖ మంత్రి క్రిస్ రైట్ ఉన్నారు. పశ్చిమాసియా పర్యటన నాలుగు రోజుల పాటు జరగనుంది. ...(మిగతా 2లో)

## త్వరలో రాష్ట్రానికి 91 పెద్ద కంపెనీలు


### మంత్రి నారా లోకేశ్ వెల్లడి



**అమరావతి, విశాఖ సమాచారం:** రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రతి కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని ...(మిగతా 2లో)

## తిరుమలలో రేపటి నుంచి వీఐపీ సిఫారసు లేఖల స్వీకరణ

### మంత్రి ఆనం వెల్లడి




**తిరుమల, విశాఖ సమాచారం:** తిరుమలలో గురువారం నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పారు. మే 1 నుంచి జులై 15 వరకు సిఫారసు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు గతంలో టీటీడీ ప్రకటించింది. ప్రజాప్రతినిధులు, టీ టీడీ బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని వెల్లడించింది. ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పింది. వేసవి సెలవుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఆ గడువును తగ్గించి మే 15 నుంచి ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

2nd pages11.qxd 5/13/2025 8:09 PM Page 2



# ఏపీ మద్యం కేసులో కీలక నిందితుడు అరెస్ట్




**అమరావతి, విశాఖ సమాచారం:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో ఆయన్ను అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకొస్తున్నారు. గోవిందప్ప భారతీ సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో విచారణకు హాజరుకావాలంటూ గోవిందప్పతో పాటు సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయరెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి మూడురోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ ముగ్గురినీ విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ ముగ్గురూ నోటీసులను బేఖాతరు చేస్తూ విచారణకు గైర్హాజరయ్యారు. ఇప్పటికే వీరి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సుప్రీంకోర్టు సైతం అరెస్టు నుంచి వీరికి మధ్యంతర రక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. 'మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు ధనుంజయరెడ్డి పాత్ర ఉంది. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారు' అని సిట్ ఇప్పటికే తేల్చింది. మద్యం ముడుపుల సొమ్మును రాజ్ కెసిరెడ్డి వీరికి చేరవేస్తే.. వీరు దాన్ని జగన్‌కు అందజేసేవారని ఇప్పటివరకూ అరెస్టైన నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టుల్లో ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో మైసూరులో బాలాజీ గోవిందప్పను సిట్ అరెస్ట్ చేసింది.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

## ముగ్గురు ఉగ్రవాదులు హతం



**కశ్మీర్:** జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. షోపియాన్ ప్రాంతంలో జిన్‌పాథర్ కెల్లర్‌లో చోటుచేసుకున్న కాల్పుల్లో వారిని మట్టుపెట్టారు. నిఘా సమాచారం మేరకు తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. తర్వాత అవి షోపియాన్‌కు విస్తరించాయి. ఉగ్రమూకలను మట్టుపెట్టేందుకు ఆర్మీ, పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలపాటు ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయి. దీనికి 'ఆపరేషన్ కెల్లర్ ' అని పేరు పెట్టారు. హతుల్లో ఇద్దరిని భద్రతా బలగాలు గుర్తించాయి. ఒకడి పేరు షాహిద్ కుట్టాయ్. 2023లో లష్కరే తయ్యిబాలో చేరాడు. హీరాపుర ప్రాంతంలో స్థానిక భాజపా నేత హత్యలో అతడి ప్రమేయం ఉంది. మరొక ఉగ్రవాదిని అద్నాన్ షఫీ దార్‌గా గుర్తించారు. అతడు 2024లో లష్కరేలో చేరాడు. 2024, అక్టోబర్‌లో వాచి అనే ప్రాంతంలో స్థానికేతర కార్మికుడి హత్యకు పాల్పడ్డాడని భద్రతా వర్గాలు వెల్లడించాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి కారకులుగా భావిస్తోన్న ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదుల ఫొటోలతో కూడిన పోస్టర్లను జమ్మూకశ్మీర్‌లో భద్రతా సిబ్బంది ఏర్పాటు చేశారు. వాటిపైన టెర్రర్ ఫ్రీ కశ్మీర్ అని సందేశం దర్శనమిచ్చింది. ఆ ఉగ్రమూకల గురించి ఎవరైనా విశ్వసనీయ సమాచారం ఇస్తే.. రూ.20 లక్షల రివార్డు ఇస్తామని వాటిల్లో పేర్కొన్నారు. ఈ సమాచారం గురించి చెప్పిన వారి వివరాలు ఎట్టి పరిస్థితుల్లో బయటకురాదని భరోసా ఇచ్చారు. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పర్యాటకుల తలపైనే గురిపెట్టి కాల్చారు. మొత్తం 10 నిమిషాల్లో 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. దీనికి లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి పాల్పడింది. దీనికి కర్త, కర్మ, క్రియ మాత్రం లష్కరే తోయిబా చీఫ్, భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది హాఫీజ్ సయాద్ అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

భారీ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది.

రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులంతటితో పాటు దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ వెల్లడించింది. మే 27 నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా జరిగితే 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం మళ్లీ ఇప్పుడే అవుతుంది. ఆ ఏడాది మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

# సౌదీకి చేరుకున్న ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ కోసం ఏర్పాటు చేసిన విందులో పలు కంపెనీల సీఈవోలు పాల్గొన్నారు. వీటిల్లో అమెజాన్, ఎన్విడియా,ఓపెన్ ఏఐ,ఉబర్,కోకాకోలా,గూగుల్,బోయింగ్ సీఈవోలు ఉన్నారు. దీనికి టెస్లా సారథి మస్క్ కూడా హాజరయ్యారు.తాను తుర్కియేకు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ఈ నెల 15 నుంచి ఉక్రెయిన్, రష్యా మధ్య చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పుతిన్, జెలెన్‌స్కీతో నేరుగా చర్చించే అవకాశాలున్నాయి.

### విమానం తాత్కాలికంగా బదిలీనే..

తనకు ఖతార్ రాజకుటుంబం అత్యంత విలువైన బోయింగ్ 737 విమానం గిఫ్ట్‌గా ఇవ్వనుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు. మరోవైపు ఆ బహుమతి తీసుకోవడం అనైతికం.. అన్న అంశాన్ని ఆయన కొట్టిపారేశారు. దాదాపు 400 మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన విమానాన్ని కానుకగా అందించనున్నట్లు ప్రచారం మొదలైంది. దీనిని ఎయిర్ ఫోర్స్‌వన్ కింద వాడుకోవాలని ట్రంప్ ఆలోచిస్తున్నారు. ఇప్పటి వరకు అమెరికా అధ్యక్షులకు అందిన అత్యంత విలువైన బహుమతి ఇదే కావొచ్చు. దీనిని స్వీకరించడంపై వచ్చిన విమర్శలను తోసిపుచ్చారు. "అంత ఉదారంగా ఖతర్ రాజకుటుంబం ఇచ్చే బహుమతిని వద్దనడానికి నేను మూరు?డిని కాదు" అని పశ్చిమాసియా పర్యటనకు వెళ్లే ముందు వ్యాఖ్యానించారు. చివర్లో దీనిని ప్రెసిడెన్షియల్ లైబ్రరీకి ఇచ్చేస్తానన్నారు. వ్యక్తిగత అవసరాలకు వాడుకొనే ఉద్దేశం లేదని తేల్చిచెప్పారు. మరోవైపు ఖతార్ ప్రతినిధి మాత్రం తాము విమానం ఇస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. తాత్కాలికంగా ఓ విమానాన్ని బదిలీ చేసే అంశం మాత్రమే చర్చల్లో ఉందని వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురి దుర్మరణం



**వినుకొండ:** పల్నాడు జిల్లాలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వినుకొండ మండలం శివాపురం వద్ద బొప్పాయి కాయల లోడ్‌తో వెళ్తున్న బొలెరో ట్రాలీని లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనాస్థలిలో ముగ్గురు మృతి చెందగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు చనిపోయారు. మృతులంతా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన వ్యవసాయ కూలీలు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు.

ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# ఊపందుకున్న 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదం

**దిల్లీ:** పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టగా.. ఆ సమయంలో పాకిస్థాన్‌కు తుర్కియే (టర్కీ) అనుకూలంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై మనదేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. 'బాయ్‌కాట్ తుర్కియే' పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. తాజాగా 'బ్యాన్ తుర్కియే' అంటూ పలువురు వ్యాపారులు కూడా ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను విక్రయించేందుకు నిరాకరిస్తున్నారు. పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల వేళ దేశంలో బాయ్‌కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఈ క్రమంలో తాజాగా పుణెలోని వ్యాపారులు కూడా ఆ దేశ యాపిల్‌లను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో అవి కనిపించకుండా పోతున్నాయి. స్థానికులు కూడా ఇతర ప్రదేశాల నుంచి దిగుమతయ్యే పండ్లను తీసుకుంటున్నారు.

### ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి..

పుణెలో మార్కెట్‌లో తుర్కియే యాపిల్‌ల సీజన్ టర్నోవర్ రూ.1000 నుంచి 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. దీంతో వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ వర్తకులు మాత్రం.. దీన్ని ఆర్థిక నిర్ణయంగా మాత్రమే కాదని, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని పేర్కొంటున్నారు. యాపిల్‌లను అక్కడ నుంచి దిగుమతి చేసుకునే బదులు హిమాచల్, ఉత్తరాఖండ్, ఇరాన్, ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు. మరోవైపు, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత కుల్‌దీప్ సింగ్ రాథోడ్ కూడా తుర్కియే తీరుపై ఇటీవల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 2023లో భీకర భూకంప




సమయంలో 'ఆపరేషన్ దోస్త్' ద్వారా భారత్ ఆ దేశానికి ఎంతో సాయం చేసిందని, అయినప్పటికీ ఆ దేశం దౌత్య ద్రోహానికి పాల్పడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా అక్కడి దిగుమతులపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు.

### భారత్‌పై ద్వేషం..

ఇదిలాఉంటే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సైనిక విమానాలు, యుద్ధనౌకను తుర్కియే పంపించినట్లు వార్తలు వచ్చాయి. ఆ ఆయుధాలనే భారత్‌పై పాకిస్థాన్ ప్రయోగిస్తోందని సమాచారం. పహల్గాం దాడి జరిగిన తర్వాత ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్ బైజాన్ మాత్రమే పాక్‌కు మద్దతిస్తూ ప్రకటనలిచ్చాయి. కశ్మీర్ అంశంలో గతంలో ఎర్డోగాన్ అనేక సార్లు అంతర్జాతీయ వేదికలపై బహిరంగంగా భారత్‌పై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే.

# 'ఆపరేషన్ సిందూర్'పై 70 దేశాల దౌత్యాధికారులకు బ్రీఫింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఈ రోజు పలు దేశాల అధికారులకు కేంద్రం ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది. దిల్లీలోని రక్షణశాఖ కార్యాలయంలో మధ్యాహ్నం ఈ కీలక భేటీ జరిగింది. ఇక, బుధవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతాపరంగా అనుసరించాల్సిన వ్యూహాలు, సైనిక సన్నద్ధతపై చర్చించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మరోవైపు విదేశాంగ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులతోనూ 'ఆపరేషన్ సిందూర్' వివరాలను కేంద్రం పంచుకోనుంది. మే 19వ తేదీన పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ శశిథరూర్ నేతృత్వంలో సమావేశం జరగనుంది. ఇందులో విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. 'సిందూర్' వివరాలను సభ్యులకు వెల్లడించనున్నారు.

# ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు చంద్రబాబు సూచించారు. సీఎం సూచనతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను అధికారులు నిలిపివేశారు.

# మరింత ఆదాయానికి ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

### మద్యం సరఫరా, అమ్మకాలు ట్రాకింగ్..

పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకం వరకు.. ప్రతీది రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలని చెప్పారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు తక్కువగా ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనికి కారణాలు అన్వేషించి వెంటనే, సరైన విధానాలను అవలంభించి ఆదాయం పెరిగేలా చూడాలని చెప్పారు. నెలవారీ లక్ష్యాలను అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలని అన్నారు.

### ఎర్రచందనం నిల్వలపై సమగ్ర అధ్యయనం..

రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని.. దీనిని విక్రయించడం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు చెప్పారు.

# త్వరలో రాష్ట్రానికి 91 పెద్ద కంపెనీలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం లోకేశ్ సమీక్షించారు. విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు 91 ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయన్నారు. వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటు చేసేలా సంబంధిత పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# సీబీఎస్ఈ 10, 12 తరగతి ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 మధ్య సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. విద్యార్థుల్లో అనారోగ్యకరమైన పోటీని నివారించేందుకు సీబీఎస్ఈ బోర్డు గత కొన్నేళ్లుగా మెరిట్ జాబితాలను వెల్లడిరచకూడదని నిర్ణయించిన విషయం తెలిసిందే.

### ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధాని శుభాకాంక్షలు

సీబీఎస్ఈ 10, 12 తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు చెప్పారు. ఇది విద్యార్థుల దృఢసంకల్పం, క్రమశిక్షణ, కఠోర శ్రమకు దక్కిన ఫలితమన్నారు. ఈ పరీక్షల్లో విజయానికి దోహదం చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతరుల పాత్రను గుర్తుంచుకొనే రోజు కూడా ఇదేనని పేర్కొన్నారు. సీబీఎస్ఈ పరీక్షల ఫలితాలు విడుదలైన అనంతరం ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మున్ముందు వచ్చే అన్ని అవకాశాల్లో పరీక్షా వారియర్లు గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా. ఇప్పుడు సాధించిన స్కోర్‌ల పట్ల కొంచె నిరుత్సాహంగా ఉన్న వారికి ఒక విషయం చెప్పాలనుకుంటున్నా. ఒక్క పరీక్ష మిమ్మల్ని ఎప్పటికీ నిర్వచించలేదు. మీ ప్రయాణం ఇంకా చాలా పెద్దది. మీ బలాలు మార్కుల పట్టికను మించిపోతాయి. ఎన్నో గొప్ప విషయాలు ఎదురు చూస్తున్నందున మీరు విశ్వాసంతో ముందుకు సాగండి. కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఉత్సుకతతో ఉండండి" అని సూచించారు.

# శత్రువుల వెన్నులో వణుకు పుట్టించాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగం చేశారు.

### గంటన్నరకు పైగా సైనికులతో..

పధాని నరేంద్రమోదీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపుర్ ఎయిర్‌బేస్ ను సందర్శించారు. అక్కడ ఉన్న సైనికులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. "ఈ (మంగళవారం) ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారు" అని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది.



ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడిరచిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, ముమ్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబసభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడానికైనా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు.

### పాక్ తప్పుడు ప్రచారానికి మోదీ చెక్..

ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# దళితుల ఇళ్లకు కరెంటు తొలగింపు అన్యాయం



**కాళ్ల:** ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా దళితుల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ తొలగించడం అన్యాయమని, వెంటనే పునరుద్ధరించకపోతే ఉద్యమిస్తామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి హెచ్చరించారు. సోమవారం కాళ్ల మండల కేంద్రంలో లంక రోడ్డులో ఉన్న దళితుల ఇళ్లను కేవీపీఎస్ బృందం పరిశీలించి, బాధితులను పరామర్శించారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కెవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ కాళ్ల మండల కేంద్రం లంక రోడ్డులో ఉన్న పది దళిత కుటుంబాలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దుర్మార్గంగా కరెంటు కట్ చేయడం అన్యాయమన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు చీకట్లో ఉంటూ కొవ్వొత్తుల వెలుగులో చదువుకుని పరీక్షలకు వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారమే దళితుల ఇళ్ళకు కరెంట్ కట్ చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఆదేశాలను పాటించాల్సి వస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పంచాయతీ, ఆర్ అండ్ బీ అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలతోనే కరెంట్ కట్ చేసినట్లు చెప్పారన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలక్ట్రికల్ ఏఈ, పంచాయతీ అధికారులు కుమ్మక్కై కరెంటు కట్ చేశారని తక్షణం వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితులు కాబట్టే ఆధిపత్యాన్ని చూపించి అన్యాయంగా కరెంటు కట్ చేశారన్నారు. తక్షణం కరెంటు ఇవ్వకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రత్యామ్నాయం చూపించే ఇళ్లు తొలగిస్తున్నామని చెపుతున్న ఎమ్మెల్యే అవాస్తవాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో తొలగించాలనుకుంటున్న ఇళ్ళకు వచ్చి బాధితులతో మాట్లాడాలన్నారు. కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో తొలగిస్తున్న పేదల ఇళ్ళకు ప్రత్యామ్నాయం చూపుతున్నారని ఎమ్మెల్యే చెపుతున్నారని ప్రత్యామ్నాయం అంటే ఇళ్ల స్థలాలు చూపి పట్టాలు చేతికివ్వడం మాత్రమే కాదని పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూల్చిన ఇళ్లకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకొనే వరకు అద్దె కూడా ప్రభుత్వమే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్, సీఐటీయు జిల్లా నాయకుడు గొర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనుకోని విపత్తు సంభవిస్తే..! ప్రభుత్వ శాఖల మాక్ డ్రిల్

### అప్రమత్తంగా ఉండాలి : జెసి సేతు మాధవన్



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):–** అకస్మాత్తుగా ఏదైనా విపత్తు సంభవిస్తే...విపత్కర, సంక్షోభ పరిస్థితులు ఎదురైతే....యుద్ధం వల్ల బాంబులు పడి లేదా గ్యాస్ లీక్, షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే....అలాంటి సమయంలో ప్రభుత్వం ఏవిధమైన సహాయ చర్యలు తీసుకుంటుందీ, వివిధ ప్రభుత్వ శాఖలు ఎటువంటి చర్యలు చేపడతాయి..ఆయా శాఖల సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలను ఏవిధంగా కాపాడతారు...అన్న అంశాలను కళ్లకు కట్టినట్టు చేసి చూపించారు. బాంబులు, ఇతర ప్రేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే విధానాన్ని కూడా వివరించారు.

.జిల్లా విపత్తుల యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో మంగళవారం సాయంత్రం మాక్ డ్రిల్ నిర్వహించారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, వైద్యారోగ్య శాఖ, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్డిఆర్‌ఎఫ్, ఆర్టిసి తదితర శాఖలు ఈ విన్యాసాల్లో భాగస్వాములు అయ్యాయి. పై అంతస్థులో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అక్కడికి అగ్నిమాపక సిబ్బంది చేరుకోవడం, క్షత గాత్రులను క్రిందకి దించడం, వారికి వైద్య సహాయాన్ని అందించడం, హుటాహుటిన ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ సిబ్బందికి ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ పడటం, అప్పటికీ పరిస్థితి అదుపులోనికి రాని పక్షంలో ఎన్డిఆర్‌ఎఫ్ దళాలు జత కలవడం, ప్రజల ప్రాణాలను రక్షించి, సహాయ చర్యలు చేపట్టడం తదితర అంశాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ ప్రేరేపిత ప్రమాదాలను సైతం ఎదుర్కొనే విధానాన్ని వివరించి, తమ సన్నద్ధతను తెలియజేశారు. అదేవిధంగా జనసమ్మర్ధం ఉండే ఆర్‌టిసి కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ లాంటి చోట్ల తీవ్రవాదులు బాంబులు లేదా ఇతర ప్రేలుడు పదార్థాలను పెడితే, వాటిని డాగ్ స్క్వాడ్ సహాయంతో కనుగొని నిర్వీర్యం చేసే విధానాన్ని సైతం ప్రత్యక్షంగా చూపించారు.

ఈ విన్యాసాల్లో జిల్లా విపత్తుల యాజమాన్యసంస్థ జిల్లా మేనేజర్ ఎం.రాజేశ్వరి, ఆర్డిఓ డి.కీర్తి, జిల్లా అగ్నిమాపక అధికారి బివిఎస్ రామ్ ప్రకాష్, జిల్లా వైద్యోరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.జీవనరాణి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పద్మశ్రీరాణి, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, డిఎస్‌పి శ్రీనివాసరావు, ట్రాన్స్‌కో ఎస్‌ఈ లక్ష్మణరావు, మున్సిపల్ కమిషనర్ పి. నల్లనయ్య, జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ, డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు, ఎన్డిఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్రావు గాడే, ఎస్‌డిఆర్‌ఎఫ్ ఆర్‌ఎస్ఐ రఘు, తాహసీల్దార్ కూర్మనాథ్, సెక్షన్ సూపరింటిండెంట్ రామకృష్ణ తదితరులు తమ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

**అప్రమత్తంగా ఉండాలి : జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్**

ఏదైనా విపత్తు లేదా అనుకోని ప్రమాదం సంభవించే సమయంలో నిర్వర్తించాల్సిన విధులపట్ల ప్రభుత్వ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద వివిధ ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా చేపట్టిన మాక్ డ్రిల్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ఇటువంటి మాక్ డ్రిల్ కారణంగా సిబ్బంది సన్నద్ధతను తెలుసుకోవచ్చునని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రజలు ఏవిధంగా ప్రవర్తించాలన్న అంశం కూడా తెలుస్తుందని చెప్పారు. ఏదైనా విపత్తు సంభవించిన సమయంలో, దానినుంచి బయటపడేందుకు, ప్రభావితులను రక్షించేందుకు ప్రభుత్వ సిబ్బంది చేస్తున్న చర్యలకు ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని, సహాయ చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

వేలం ప్రకటన

వేలం కేటలాగ్ నం. WAT-2WR-VSKP-01

వివరణ: విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో డోర్ పికప్ మరియు డోర్ డెలివరీ యొక్క సేవల ఆప్షనల్ సదుపాయంతో రెండు వీలర్ మరియు ఇతర పార్శిల్/లగేజీల ప్యాకింగ్.

ట్రిప్‌లు/రోజులు: 1096
లాట్ ప్రారంభ తేది & సమయం: 23.05.2025న 11.00 గం.లకు లాట్ ముగింపు తేది & సమయం: 23.05.2025న 11.30 గం.లకు Min Incr (%): 0.2%

పై ఇ-వేలం ప్రకటన యొక్క పూర్తి సమాచారం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లో లభించును.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ / వాల్తేరు

PR-121/Q/25-26


# చంద్రబాబు ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసింది

### సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు

**ఢిల్లీ:** సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. వాటిని అమలు చేయలేక డకౌట్ అయ్యారని సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారన్నారు. చంద్రబాబు తీరు చూస్తే వాగ్దానాలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు.

చంద్రబాబు ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ పూర్తయ్యిందని చమత్కరించారు. అమరావతి పేరుతో మళ్లీ భూసేకరణ చేయడానికి మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. గతంలో భూమి ఇచ్చిన రైతులకే ప్రభుత్వం ఆర్థికంగా న్యాయం చేయలేదన్నారు. అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అమరావతికి 7 వేల ఎకరాలు సరిపోతుందని గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు.

# గురు గ్రహ ధ్రువాల వద్ద.. వందల రెట్ల కాంతి




**వాషింగ్టన్:** అంతరిక్షం నుంచి వచ్చే అధిక విద్యుదావేశం గల కణాలు భూ ధ్రువాలపైనున్న వాతావరణంలోని వాయు కణాలతో ఢీకొన్నప్పుడు ఆకాశంలో అందమైన జ్యోతులు నర్తిస్తూ కనిపిస్తాయి. వీటిని ఉత్తర, దక్షిణ ధ్రువ జ్యోతులని అంటారు. భూమికన్నా ఎన్నో రెట్లు పెద్దదైన గురు గ్రహ ధ్రువాల వద్ద వందల రెట్లు ఎక్కువ కాంతితో వెలుగులు నర్తిస్తున్నాయని జేమ్స్ వెబ్ అంతరిక్ష టెలిస్కోప్ కనిపెట్టింది. 2023 క్రిస్మస్ నాడు ఈ టెలిస్కోప్ తీసిన గురు జ్యోతుల ఫొటోలను శాస్త్రజ్ఞులు పరిశీలించారు. గతంలో వాయేజర్ 2 అంతరిక్ష నౌక నెప్ట్యూన్ గ్రహం ధ్రువాల వద్ద కూడా ఒక మోస్తరు కాంతులను కనిపెట్టింది.

# నేలకు ఒరిగిపోతున్న విద్యుత్ స్తంభాలు..!!

● గ్రామాల్లో వ్రేలాడుతున్న విద్యుత్ వైర్ లు... ● లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మేన్ లు, ఏఈ పర్యవేక్షణ ఏది..?? ● కన్నెత్తి చూడని విద్యుత్ శాఖ అధికారులు ● అనుకోని ప్రమాదాలు జరిగితే భాధ్యత ఎవరిది..?? ● చేతులు కాలాక ముందే ఆకులు పట్టుకుంటే మంచిది కదా..?? ● ఆందోళన లో స్థానిక ప్రజలు ఆవేదన

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** మండలంలో పలు గ్రామాల్లో చాలా కాలంగా విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. ఎల్. సింగవరం, కోడెంపూడి మెయిన్ రోడ్డు ఇరు వైపులా వర్షాలు, ఇదురు గాలులకు విద్యుత్ స్తంబాలు ఒరిగిపోయి ఉండడం తో విద్యుత్ వైర్‌లు క్రిందకు వ్రేలాడుతున్నాయని పశువులు ను మేత కు తీసుకువెళ్లే పశువులు కాపరులు, గ్రామాల్లో ప్రజలు భయం తో ఆందోళన చెందుతున్నారు. చాలా కాలంగా విద్యుత్ స్తంబాలు నేలకు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నప్పటికి సంబంధిత విద్యుత్ శాఖ కు చెందిన లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మేన్ లు, ఏఈ ల నిర్లక్ష్యం తో పర్యవేక్షణ కొరవడుతుండడం మండలంలో ఎక్కడ విద్యుత్ సమస్యలు నెలకొన్నాయో, ఎక్కడ ప్రమాదాలు పొంచి ఉన్నాయో విద్యుత్ శాఖ అధికారులకు కానరావడం లేదు. నెల నెల



వేలల్లో జీతాలు తీసుకుంటూ మామూళ్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలు పైన కనబడకపోవడం ఆశ్చర్యం గాను, విడ్డురంగా కనబడుతుంది. పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్న ఎవరు ఎలా పోతే మాకేంటి నెల నెల మా జీతాలు మాకు టన్షన్ గా వచేస్తున్నాయి కదా అని ప్రజలు ప్రాణాలను ప్రమాదాలు బారిన పడేసి పట్టించుకోకుండా నిమ్మకు నీరేత్తి నట్లు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నెలకు ఒరిగిపోతున్న విద్యుత్ స్తంభాలను సరిచేసి ప్రజలు, పశువులు ప్రమాదాలు బారిన పడకుండా చూడాలని, అనుకోని ప్రమాదాలు జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని చేతులు కాలాక ముందే ఆకులు పట్టుకుంటే మంచిదని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.... సిఐటియు

**పరవాడ, (విశాఖ సమాచారమ్):–** ఉపాధి హామి చట్టం పరి రక్షణకు బడ్జెట్లో నిధులు పెంచాలని ,పెండింగ్ బకాయిలు చెల్లించాలని కనీస వేతనం 600 రూ ,,, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తు ఉపాధి హామీ కూలిలు ఈనెల 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు మంగళవారం బొద్దపు వానిపాలెం గ్రామాల్లో పని ప్రదేశాల్లో సమావేశాలు ఎర్పాటు చేసి గని శెట్టి మాట్లాడారు,ఊర్లో పనిలేక కడుపు చేత పట్టు కొని వలసలు పోయే వ్యవసాయ కూలిలకు గ్రామీణ ఉపాధిహామీ చట్టమే దిక్కు.ఉపాధి పనులు ఉండ బట్టే డిగ్రీ చదువుకున్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఈ పని చేసి బతుకుతున్నారని తెలిపారు. పరమాన్నం దొరకక పోయిన కనీసం ఆకలితో చావకుండా కల్లో, గంజోతాగి బతుకీడుస్తున్నారని తెలిపారు. ఇలాంటి చట్టాన్ని కూడా పాలకవర్గాలు సక్రమంగా అమలు చేయకుండా మెల్లమెల్లగా రద్దు చేయాలని చూస్తున్నాయని తెలిపారు. గతంలో ఉపాధి హామీ పనికి వెళ్ళే వారికి మంచినీళ్ళు, పనిముట్లు, నీడకోసం టెంట్, ఎండాకాలంలో మజ్జిగ, ఒవర్సీస్ ప్యాకెట్లు ఇచ్చేవారు. నేలగట్టిగా ఉంటుంది కాబట్టి సమ్మర్ అలవెన్స్, 5 కి.మీ దాటితే రాను,



పోను ఛార్జీలు, ప్రతి వారం పేస్లిప్ప ఇచ్చేవారని ఇప్పుడు ఇవన్నీ తీసేశారని తెలిపారు అడిగితే ప్రతిదానికి పై నుండి నిధులు రావడం లేదని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఉపాధి పనిలో కూలీలు ఎంత తవ్వితే అంత కూలి వస్తుంది. తప్ప రోజు కూలి కాదని తెలిపారు,ఆన్లైన్ మస్టర్లు, ఇన్ని బాధలు పెట్టి పొమ్మన కుండా పొగపెట్టి కూలీలను నానా ఇబ్బందుల పెడుతున్నారని తెలిపారు. ప్రతివారం వేతనాలు ఇవ్వాల్సి ఉండగ 5 వారాలు గడిచినా కూలి ఇవ్వడం లేదని తెలిపారు, ఎవరిని ప్రశ్నించినా ఢిల్లీ నుండి డబ్బులు రాలేదంటు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు లక్షల కోట్లు పెద్దలకు ఇస్తున్న ప్రభుత్వాలు పేదలు పనిచేసే ఉపాధి పనికి మాత్రం నిధులు ఇవ్వపోగ.ప్రతి ఏటా నిధులు తగ్గించడం వల్ల జాబ్ కార్డులు తగ్గి పోతున్నాయని తెలిపారు. శ్రామికులు చేసే పని తగ్గించి కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు జేబులు నింపే పనులకు సిమెంట్ రోడ్లు, భవనాలకు డబ్బులు మళ్లించి కూలీలు కడుపులు కొడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు,కూలీలు పోరాడితేనే ఉపాధిహామీ చట్టం వచ్చిందని తెలిపారు కాబట్టి దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలిలపై ఉందన్నారు. ఈ చట్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2 లక్షల కోట్లు కేటాయించాలని 200రోజులు పని ఇవ్వాలని, రోజుకూలి కనీసం రూ.600/–లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్, మంచినీళ్ళు, పనిముట్లు, టెంట్, పేస్లిప్ప, మేట్లకు రూ.5/–లు పారితోషికం ఇవ్వాలి. ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.5 లక్షలు ఇవ్వాలి. క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు అరికట్టాలి. ఈ డిమాండ్ల పై దేశవ్యాప్తంగా ఈ నెల 20న ఉపాధిపని బంద్ చేసి ప్రభుత్వాలకు మన నిరసన తెలియజేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు!

### ఆలయ ప్రాంగణంలో నిరంతరాయంగా చలివేంద్రం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకునిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో వైశాఖ మాసం శుక్ల పక్షం పాడ్యమి మంగళవారం సందర్భంగా స్వామివారికి నిత్య పూజలతో ప్రారంభమై పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, పూల మాలలు తులసి మాలలు, వడ మాలలు తదితర పూజా సామాగ్రితో అలంకరణ అనంతరం సింధూర అర్చన, నాగవల్లి ధళార్చన నీరాజన మంత్ర పుష్పం మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, హరి స్వామి తదితరులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయం ఆవరణలో భక్తులు, దాతలు సహాయ సహకారాలతో చలివేంద్రం కొద్ది నెలలుగా నిరంతరాయంగా కొన సాగుతుంది, ఇందులో భాగంగా మంగళవారం కొమ్మాది టీచర్స్ లేఅవుట్ కి చెందిన కె.అభిరామ్, దుర్గా భవానిల ప్రథమ పుత్రిక శ్రీవిద్య జన్మదినాన్ని పురస్కరించుకొని చలివేంద్రానికి సహాయ సహకారాలు అందించారు.

దాతలు తో కలిపి ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, సభ్యులు గూడేల రాజు, పిల్లా పోతరాజు, దుక్క అప్పారావు, పొట్నూరి వాసు, పోతిన రాంబాబు, పి.గుప్తా తదితరులు భక్తులకు, పాదచారులకు వాహనాల మీద ప్రయాణాలు సాగిస్తున్న వాహన దారులకు మజ్జిగ పంపిణీ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.

# పెదజాలారిపేటలో జరిగిన సివిల్ మాక్ డ్రిల్ లో పౌరుల్లో చైతన్యం నింపిన రక్షణ దళాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** అనుకోని రీతిలో ఎదురయ్యే ఆపద పట్ల, విపత్కర పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉందామని, ఎలాంటి క్లిష్టమైన సమస్యలనైనా దీటుగా ఎదుర్కొందామని ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. రక్షక దళాలు పౌరుల్లో ధైర్యం నింపాయి. ఉగ్రదాడులు జరిగితే ఎలా స్పందించాలో తెలుపుతూ అవగాహన కల్పించాయి. తక్షణ సాయం ఎలా పొందాలి... ఆపద నుంచి ఎలా గట్టెక్కాలి అనే అంశాలపై నమూనా ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించాయి. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పెదజాలారిపేట టిడ్కో గృహ సముదాయం వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్ ఆసాంతం ఆశక్తికరంగా సాగింది. అక్కడి పౌరుల్లో చైతన్యం నింపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు ఉగ్రదాడులపై అప్రమత్తం చేస్తూ ప్రత్యేకంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. దీనిలో ప్రధానంగా ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు కీలకంగా వ్యవహరించాయి. టిడ్కో గృహాల్లో పొగ బాంబులు పేలగా వాటిని అగ్నిమాపక యంత్రం సాయంతో మంటలను అదపు చేశాయి. క్షతగాత్రులను హుటాహుటిన తాత్కాలిక వైద్య శిబిరానికి తరలించాయి. ప్రత్యేక జాగిలాలతో ప్రమాదం జరిగిన ప్రాంతంలో తనిఖీలు చేపట్టాయి. ఆ ప్రాంత ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేశాయి. ఒకవేళ అనుకోని రీతిలో ప్రమాదం వాటిల్లితే ఎలా వ్యవహరించాలో స్పష్టంగా తెలియజేశాయి.

**అదే ప్రాంతంలో బ్లాకౌట్ నిర్వహించిన అధికారులు, సిబ్బంది**

బుధవారం సాయంత్రం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించిన అధికారులు, సిబ్బంది అదే ప్రాంతంలో రాత్రికి బ్లాకౌట్ నిర్వహించాయి. టిడ్కో గృహ సముదాయాలు, సమీప ప్రాంతంలో విద్యుత్ నిలిపివేసి కార్యకలాపాలను చేపట్టారు. శత్రుమూకలు మన ప్రాంతాలను గుర్తించడానికి వీలులేకుండా విద్యుత్ నిలిపివేయాలని, చీకట్లో ఉంటే ప్రమాదం తప్పుతుందని పేర్కొంటూ రక్షణ దళాలు అవగాహన కల్పించాయి.

మాక్ డ్రిల్ కార్యక్రమంలో భీమిలి ఇన్ఛార్జి ఆర్డీవో సుధాసాగర్, జిల్లా అగ్నిమాపక అధికారి రేణుకయ్య, డివిజనల్ ఫైర్ అధికారి సింహాచలం, సివిల్ డిఫెన్స్ ఎస్.డి.సి. మధుసూదన్ రావు, ద్వారకా ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, జోన్ –3 కమిషనర్, ఇతర సిబ్బంది, విద్యుత్, రెవెన్యూ, పోలీసు, సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ రక్షక దళాల అధికారులు, సిబ్బంది, పెదజాలారిపేట ఆదర్శ గ్రామం పౌరులు తదితరులు భాగస్వామ్యమయ్యారు.

# కొత్తకోట లైబ్రరీకి పుస్తకాల వితరణ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** కొత్తకోట ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘ ఆధ్వర్యంలో వారి సంఘ సభ్యులైన తాళ్లపరెడ్డి రఘు సన్నాఫ్ శేషు సుమారు 7000 రూపాయలు విలువైన పోటీ పరీక్షల పుస్తకాలు అనగా డీఎస్సీ (టీచర్,) ఆర్ఆర్బీ రైల్వే రిక్రూట్మెంట్ పోలీస్ కానిస్టేబుల్ వంటి పోటీ పరీక్షలు పుస్తకాలు లైబ్రరీకి బహుకరించడం జరిగింది. కార్యక్రమంలో సంఘ సభ్యులు గట్రెడ్డి రాంబాబు , కలం నర్సింగ్ రావు గారు అంగజాల వీర ప్రకాష్, తరిపే ఈశ్వరరావు గుమ్ముడు వాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ మణి నిరుద్యోగ యువకులు పాల్గొని ఇంత మంచి కార్యక్రమం చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# 17,18 తేదీల్లో గైనకాలజీ సదస్సు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** భారతదేశ గైనకాలజీ వైద్యశాస్త్రంలో అగ్రగామిగా కొనసాగుతున్న ఫెడరేషన్ అఫ్ అబ్స్ట్రిక్ మరియు గైనకాలజికల్ సొసైటీస్ అఫ్ ఇండియా వేవ్స్–2025 పేరిట సదస్సు నిర్వహిస్తోంది.

ఈ సమావేశం మే 17 నుండి 18 వరకు బీచ్ రోడ్డు లోని హెూటల్ రాడిసన్ బ్లూలో జరగనుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ గైనకాలజిస్టులు, మహిళా ఆరోగ్య నిపుణులు, వైద్య విద్యార్థులు మరియు పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో ఆధునిక లాపరోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, గర్భధారణ పద్ధతులు, ప్రసూతి సమయంలో అత్యవసర చికిత్సలు, హార్మోనల్ చికిత్సల్లో ఉన్న సవాళ్లు, మరియు మహిళల పునరుత్తరణ ఆరోగ్యం వంటి అనేక కీలక అంశాలపై వివిధ సెషన్లు నిర్వహించబడతాయి. ఈ కాన్ఫరెన్స్‌కి డా.కె సుబ్బరాజు డా. టీ. రాధ ,ఆర్గనైజింగ్ ఛైర్‌పర్సన్‌లు గా వ్యవహరిస్తున్నారు. వీరితో పాటు ఓజీ విశాఖపట్నం సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పద్మావతి నాయుడు పాల్గొంటారు. ఈ కార్యక్రమం వైద్య నిపుణులకు విజ్ఞాన మార్పిడి వేదికగా నిలవనుంది. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17 సాయంత్రం 5.30కి జరిగే ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు హాజరవుతారు. పూర్తి వివరాలకుఆర్గనైజింగ్ చైర్ పర్సన్ డాక్టర్ టి.రాధ, సెల్ నెంబర్9849666803,సెక్రటరీ డాక్టర్ పల్లవి, సెల్ నెంబర్9396604477కు సంప్రదించాలి.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలుకు ఇంటర్వ్యూలు

**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 13, 14 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని ఎంపీడీవో వెంకన్న బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ 2025బి2026 ఏడాదికి గాను ప్రభుత్వం నుంచి మంజూరైన 14 యూనిట్లకు గాను, మండలంలో 28 గ్రామపంచాయతీలలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు ఎస్బిఐ రావికమతం, ఏపీజీవీబీ రావికమతం, యు బి ఐ రావికమతం, ఎస్బిఐ సీతయ్యపేట బ్రాంచ్ మేనేజర్లు హాజరవుతారన్నారు. ఇంటర్వ్యూలకు విధిగా మీ యొక్క ధ్రువీకరణ పత్రాలను తీసుకొని హాజరు కావలసిందిగా తెలియపరిచారు.

2nd pages11.qxd 5/13/2025 8:09 PM Page 4



విశాఖ సమాచారమ్
బుధవారం 14-5-2025

# పాక్‌కు గట్టి హెచ్చరిక

భారత్ – పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో మన ప్రధాని నరేంద్రమోదీ సోమవారం రాత్రి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ మొదలయ్యాక జాతినుద్దేశించి ఆయన మాట్లాడటం ఇదే తొలిసారి. ఆయన మాటల్లో పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. భారత్ వైఖరిని స్పష్టంగా చాటిచెప్పారు. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చింది. నవ యుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించింది. దాయాది దేశం మన పాఠశాలలు, సాధారణ ప్రజల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటే.. వారి ముఖ్యమైన మౌలికవసతులు, ఉగ్రవాద స్థావరాలను విధ్వంసం చేసి మన సత్తాను చాటగలిగాం. 21వ శతాబ్దపు సరికొత్త యుద్ధంలో భారత్ తన స్వదేశీ ఆయుధ శక్తిని ప్రపంచానికి చూపింది. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబసభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికిపైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించాం. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని ప్రధాని స్పష్టంచేశారు. ఆపరేషన్ సిందూర్ కేవలం పేరుకాదు. కోట్ల మంది ప్రజల మనోభావనల ప్రతిబింబం. న్యాయం కోసం అఖండ ప్రతిజ్ఞ. భారతీయ సేన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ కేంద్రాలపై అత్యంత కచ్చితత్వంతో దాడిచేసింది. భారత్ ఇంతపెద్ద నిర్ణయం తీసుకుంటుందని ఉగ్రవాదులు కలలో కూడా ఊహించలేదు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారతీయ క్షిపణులు, డ్రోన్లు విరుచుకుపడ్డాయి. ఉగ్రవాద సౌధాలతోపాటు వారి నైతిక స్థైర్యాన్ని కూల్చేశాయి. బహావల్‌పూర్, మురీద్కేలు ప్రపంచ ఉగ్రవాద విశ్వవిద్యాలయాలుగా మారాయి. ప్రపంచంలో ఎక్కడ ఏ పెద్ద ఉగ్రవాద దాడి జరిగినా అందులో వీటిపాత్ర ఉంటోంది. 9/11 సహా దేశంలో దశాబ్దాల తరబడి జరుగుతూ వచ్చిన పెద్దపెద్ద ఉగ్రవాద దాడులన్నీ వీటితో ముడిపడి ఉన్నాయి. ఉగ్రవాదులు మన సోదరీమణుల సిందూరం తుడిచేస్తూ వచ్చారు. అందుకే ఆ ఉగ్రవాద ప్రధాన కార్యాలయాన్ని సైన్యం ధ్వంసం చేసింది. గత మూడు దశాబ్దాలుగా ఈ ఉగ్రవాదులు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతూ భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతూ వచ్చారు. ఒక్క దెబ్బతో వీరిని సైన్యం తుడిచిపెట్టింది. భారత్ కార్యాచరణను చూసి పాకిస్థాన్ పూర్తి నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయింది. ఒక రకంగా బిత్తరపోయింది. ఈ తత్తరపాటులో మరో దుస్సాహసానికి పాల్పడిరది. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు పలకడానికి బదులుగా భారత్‌పైనే దాడిచేయడం మొదలుపెట్టింది. మన పాఠశాలలు, కళాశాలలు, గురుద్వారాలు, ఆలయాలు, సామాన్య ప్రజల ఇళ్లను, మన సైనిక స్థావరాలనూ లక్ష్యంగా చేసుకుంది. కానీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు ఎలా గడ్డిపోచల్లా గాల్లో కలిసిపోయాయో ప్రపంచం చూసింది. పాకిస్థాన్ చాలా గర్వంగా భావించే వైమానిక స్థావరాలను మన సైన్యం పూర్తిగా దెబ్బతీసింది. యుద్ధ మైదానంలో మనం ప్రతిసారీ పాకిస్థాన్‌ను మట్టి కరిపించాం. ఆపరేషన్ సిందూర్ రూపంలో ఎడారులు, పర్వతాల్లోనూ మన సామర్థ్యాలను ప్రదర్శించాం. ఈ ఆపరేషన్ ద్వారా 'భారత్‌లో తయారీ' ఆయుధాల ప్రామాణికత నిరూపితమైంది. ఈ యుగం యుద్ధానిది కాదు... ఉగ్రవాదులదీ కాదు. దేశ ప్రజలారా! ఈరోజు బుద్ధ పూర్ణిమ. బుద్ధ భగవానుడు మనకు శాంతిమార్గం చూపారు. శాంతి మార్గం కూడా అత్యంత శక్తితోనే ఉంటుంది. వికసిత్ భారత్ కలలను సాకారం చేసుకోవాలంటే భారత్ శక్తిశాలి కావడం చాలా అవసరం. అవసరమైనప్పుడు ఈ శక్తిని ఉపయోగించడం కూడా అత్యవసరం. ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచం మొత్తం పాకిస్థాన్ వాస్తవ ముఖచిత్రాన్ని చూసింది. హతమైన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆ దేశం ఉన్నతాధికారులు పాల్గొనడం.. ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదానికి ప్రబల సాక్ష్యం. ఉగ్రవాదం–చర్చలు, ఉగ్రవాదం–వాణిజ్యం ఒకేసారి సాధ్యం కావు. ఒకేచోట నీళ్లు, రక్తం ప్రవహించవు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయానికైనా వెనుకాడబోం.పాక్ సైన్యం, అక్కడి ప్రభుత్వం ఉగ్రవాదానికి ఎలా నీళ్లు, ఎరువు వేస్తూ వస్తున్నాయో అలాగే అవి ఏదో ఒకరోజు ఆ దేశాన్ని కూడా అంతం చేస్తాయి. పాకిస్థాన్ తనను తాను కాపాడుకోవాలంటే ఉగ్రవాద వ్యవస్థల్ని ధ్వంసం చేయాల్సిందేనని ప్రధాని మోదీ గట్టిగా హెచ్చరించడాన్నిబట్టి ముందుముందు మరింత కఠినంగా వ్యవహరిస్తామని చాటిచెప్పారు.


# మారిన ట్రెండ్.. ఇప్పుడంతా ప్రొటీన్ మంత్రం

ఉత్పత్తులకు సరికొత్త 'హెల్త్ ట్యాగ్' పేరులోనే ప్రొటీన్ ప్రస్తావన
అమూల్, బ్రిటానియా, ఐటీసీ.. అన్నీ ఇదే బాటలో లేబుళ్లను జాగ్రత్తగా చదవాలి
ఐసీఎమ్ఆర్ – ఎన్ఐఎన్ సూచన

గతంలో అన్ని పోషకాలూ ఇందులోనే ఉన్నాయి అంటూ పాలల్లో కలుపుకొని తాగే పొడులు, బిస్కట్ల వంటివాటిని కంపెనీలు తీసుకొచ్చేవి. ఇప్పుడు ట్రెండ్ మారింది. కరోనా తరవాత ప్రజల్లో ఆరోగ్య స్పృహ బాగా పెరిగింది. రాగి ఇడ్లీ మొదలు మొలకలు, ఫ్రూట్ సలాడ్లు, చిరు ధాన్యాల వంటకాలు.. ఇవన్నీ చాలామంది నిత్య జీవితంలో భాగమైపోయాయి. విడివిడిగా పోషకాలు, వాటి అవసరంపై అవగాహనా పెరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవల కొన్ని కంపెనీలు ప్రొటీన్ మంత్రాన్ని జపిస్తున్నాయి. మా ఉత్పత్తిలో అత్యధిక ప్రొటీన్ ఉందంటూ ప్రత్యేకంగా ప్రచారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసలు మనకు రోజువారీ ఎంత ప్రొటీన్ కావాలి? అది ఎలా లభిస్తుంది? భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎమ్ఆర్), జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) ఏం చెబుతున్నాయి?

అమూల్ కంపెనీ ఇటీవల 'ప్రొటీన్ కుల్ఫీ'ని మార్కెట్లోకి విడుదల చేసింది. ఇందులో 10 గ్రాముల ప్రొటీన్ ఉంటుందని ప్యాక్‌మీద పెద్దగానే ముద్రించింది. అమూల్ ఇప్పటికే బటర్ మిల్క్, రోజ్ లస్సీ, కూల్ కేసర్, కూల్ కాఫీ, టిన్ పనీర్ వంటి వాటిని 'హై ప్రొటీన్' పేరుతో విక్రయిస్తోంది. ఇంకా ఆసక్తికరం ఏంటంటే.. ప్రొటీన్ సమోసా, ప్రొటీన్ వడాపావ్ వంటివి కూడా తీసుకొచ్చింది. అలాగే మిల్క్ మిస్ట్ కంపెనీ 'స్కైఆర్'– హై ప్రొటీన్ పెరుగు తీసుకొచ్చింది. ఇందులో 11 గ్రాముల ప్రొటీన్ ఉంటుందట. ఐటీసీ కంపెనీ 'ఆశీర్వాద్' ఉత్పత్తుల్లో భాగంగా...నమ్మ చక్కీ పేరిట గోధుమ పిండి విక్రయిస్తోంది. ఇందులోనూ 'హై ఇన్ ప్రొటీన్' అని ప్యాక్ మీదే ముద్రించి, ప్రతి 100 గ్రాముల్లో 14.7 గ్రాముల ప్రొటీన్ ఉంటుందని రాశారు. బ్రిటానియా కంపెనీ 'బి యు' పేరిట ప్రొటీన్ బార్‌లు తెచ్చింది. 45 గ్రాముల ఈ బార్‌లో 10.8 గ్రాముల ప్రొటీన్ ఉంటుందని పేర్కొంది. ఇవేకాదు, ఇంకా చాలా కంపెనీలు.. ఇప్పుడు ప్రొటీన్ మంత్రం జపిస్తున్నాయి. కరోనా తరవాత ప్రజల్లో పెరిగిన ఆరోగ్య స్పృహను దృష్టిలో పెట్టుకుని, వినియోగదారులను ఆకట్టుకునేందుకు ఇలాంటి ఉత్పత్తులు తీసుకొస్తున్నాయి.

**ఐసీఎమ్ఆర్ – ఎన్ఐఎన్ ఏమంటున్నాయి?**




భారతీయులు ఎలాంటి ఆహారం తీసుకోవాలో పూర్తి మార్గదర్శకాలతో ఐసీఎమ్ఆర్ – ఎన్ఐఎన్... 'డైటరీ గైడ్‌లైన్స్ ఫర్ ఇండియన్స్ 2024' పుస్తకం వెలువరించాయి. శరీరంలో ఎంజైములు, హార్మోన్లు, హిమోగ్లోబిన్, కణత్వచం భాగాల వంటివాటి తయారీ.. ఇలాంటి ఎన్నో పనులకు ప్రొటీన్లు చాలా అవసరం. విరిగిపోయిన కణజాలాల స్థానే కొత్తవాటి కోసమూ ప్రొటీన్లే కావాలి. ఎదిగే పిల్లల్లో కండరాలు, ఎముకల నిర్మాణానికీ ఇవే అవసరం.

**ఎంత ప్రొటీన్ అవసరమంటే**

ఐసీఎమ్ఆర్ – ఎన్ఐఎన్ సూచనల ప్రకారం.. ఆరోగ్యంగా ఉండే ఒక వ్యక్తి... తన శరీరంలో ప్రతి కేజీ బరువుకీ రోజుకి 0.83 గ్రాముల ప్రొటీన్ తీసుకోవాలి. అంటే సగటున 25 కేజీల బరువుండే మనిషి రోజుకి సుమారు 21 గ్రాముల ప్రొటీన్, 50 కిలోలుంటే 42 గ్రాములు, 65 కిలోలుంటే 54 గ్రాముల ప్రొటీన్ తీసుకోవాలి. అలాగని ప్రొటీన్ ఉండే ఆహారం ఒక్కటే తీసుకుంటే.. కండరాల బలం పెరగదు. కార్బోహైడ్రేట్లు, కొవ్వులు కూడా చాలా అవసరం. అంతేకాదు, రోజూ సరిపడా శారీరక వ్యాయామం చేయకపోయినా మనం తీసుకున్న ప్రొటీన్లు కండరాల నిర్మాణానికి తోడ్పడవు. మార్కెట్లోకి కొన్ని కంపెనీలు ప్రొటీన్ పౌడర్లను కూడా విడుదల చేస్తున్నాయి. ఇందులో అదనంగా షుగర్లు, స్వీటెనర్లు, ఇతరత్రా కృత్రిమ పదార్థాలు ఉంటున్నాయి. ప్రొటీన్ సప్లిమెంట్ల రూపంలో అత్యధిక ప్రొటీన్ తీసుకోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదని ఐసీఎమ్ఆర్ చెబుతోంది. చాలామంది అథ్లెట్లు సప్లిమెంట్ల అవసరం లేకుండానే.. తమ రోజువారీ ఆహారంలో నుంచే తమ శరీరానికి అవసరమైన ప్రొటీన్ పొందగలుగుతారని స్పష్టం చేస్తోంది.

**లేబుల్ చదవాలి**

మార్కెట్లో ఏ వస్తువు కొన్నా లేబుల్ మాత్రం తప్పనిసరిగా చదవాలని ఐసీఎమ్ఆర్ సూచిస్తోంది. ఉదాహరణకు 'తక్కువ కొవ్వులు (లో ఫ్యాట్)' అని లేబుల్‌లో రాస్తారు. కానీ, ఆ ఉత్పత్తి ద్వారా చాలా క్యాలరీలు వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల మిగతా సమాచారాన్ని కూడా చదవాలి. గుడ్ సోర్స్ ఆఫ్ ప్రొటీన్, విటమిన్ డి.. వంటివి లేబుల్‌లో రాసి ఉంటే.. సింగిల్ సెర్వింగ్ ద్వారా 10 నుంచి 19 శాతం ఆ పోషకం మనకు అందే అవకాశం ఉంటుంది.

**ప్రొటీన్లు అత్యధికంగా ఉండేవి**

మాంసం, గుడ్లు, చికెన్, చేపలు, పాలు, పప్పు దినుసులు, సోయా బీన్, కిడ్నీ బీన్స్, బఠానీ, పెసలు, శెనగలు, బాదం, పిస్తా, జీడిపప్పు, అక్రోటు, గుమ్మడి గింజలు, అవిసె గింజలు, నువ్వులు, క్వినోవా మొదల్కెనవి మాంసాహారులఅ వారంలో 700 – 900 గ్రాముల చేపలు లేదా చికెన్ తినడం వల్ల వారికి అవసరమైన ప్రొటీన్ అందుతుంది.

**ప్రాసెస్డ్ ఫుడ్ కొనేస్తున్నారు**

కేంద్ర గణాంక శాఖ 'గృహ వినియోగ వ్యయ సర్వే' ప్రకారం... పానీయాలు, ప్రాసెస్డ్ ఆహారంపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు నెలకు సగటున చేసే ఖర్చు 2022 – 23తో పోలిస్తే 2023 – 24లో పెరిగింది.

# అయినదానికీ.. కానిదానికీ కోపావేశం

కోప్పడకు అని పదే పదే చెప్తుంటావు...నీకేం చెప్తావు...బాగానే ఉంది....కానీ అదెలా సాధ్యం...అని అనగానే కోప్పడే మనుషులను మనం చూస్తూనే ఉంటాం. ఇతరులను కోప్పడకు అని చెప్తూ అతనే కోప్పడుతుంటాడు. అది సముచితమైన కోపమేనా...

ఒకరినొకరు అర్థం చేసుకుంటే కోపం రాదని చెప్పడం కద్దు.

ఒకరు ఒకరిని అర్థం చేసుకోవడానికి ముందర ఈ కోపం గురించి అర్థం కాస్తంత అర్థం చేసుకోవలసి ఉంది.

కోపం రావడం సర్వసహజం. అయితే ఆ కోపాన్ని ఏ సందర్భంలో ఎలా ప్రదర్శిస్తున్నామనేది ముఖ్యం. దానిని బట్టే కోపం వల్ల మంచో చెడో ఏదో ఒకటి జరగడం తథ్యం.

సరేగానీ అదలా ఉండనిద్దాం.

ఈనాడు శాస్త్రీయపరంగా ఆ కోపం గురించి చూద్దాం.

సహజమని అంటాం కదూ అంటే నేచురల్ ఇన్ స్టింక్ట్. వాటిలో కోపమూ ఒకటి.

ఓ సదుద్దేశంతోనే కోపాన్ని ప్రకృతి మనకిచ్చింది. దానిని మొదటగా మనం అర్థం చేసుకోవాలి.

పాము పడగ విప్పుతుంది. తేలు కుడుతుంది. ముళ్ళపంది చలిస్తుంది. పులి గాండ్రిస్తుంది. సింహం గర్జిస్తుంది. గాడిద వెనక కాలిని కదిలిస్తుంది. ఇవన్నీ కోపాలే. దేని కోసం ఈ కోపం వస్తుంది. స్వీయ రక్షణ కోసం.

గాడిద తన్నదు. ఆవు కుమ్మదు. తేలు కుట్టదు. పులి దాడి చేయదు. ఇలా అంతా జరిగితే అవన్నీ



ఎప్పుడో ఈ భూమ్మీద కనిపించకుండా పోయేవి. సహజ గుణంగా అవన్నీ తమ తమ కోపాన్ని ప్రదర్శిస్తుంటాయి. అది సర్వసహజం. ఈ తేలుంది చూసారూ అది చాలా సాత్మీకం...ఒక్కరినీ కుట్టదు అని అంటే అది బహుశా రబ్బరు తేలు అయి ఉండొచ్చు.

మిగిలిన ప్రాణులకు, మనిషికి మధ్య ఓ తేడా ఉంది. మనిషికి ఆలోచించే గుణం ఉంది.

అందువల్ల అతను స్వీయ రక్షణ కోసం మాత్రమే కాకుండా మరొక కారణం కోసం కోపాన్ని ప్రదర్శిస్తాడు. దానిని న్యాయమైన కోపం (Righteous Indignation) అని అంటారు.

న్యాయం కోసం కోప్పడవచ్చు. నీతి కోసం కోపాన్ని ప్రదర్శించవచ్చు.

మహాత్ముల కోపం..

గాంధీ సత్యాగ్రహం

దేవుడు మూడో కన్ను తెరిచాడు అని ఏవేవో అంటుంటాం. అవన్నీ ఈ రకానికి చెందిన కోపాలే.

కోపం ఓ శక్తి అని శాస్త్రం అంటోంది.

గుండె వేగంగా కొట్టుకుంటోంది. పెదవులు వేగంగా కదలటం, పళ్ళు కొరకటంస కళ్ళు ఎరుపెక్కడం, రక్తం వేగంగా ప్రవహించడం, మాటలు తడబడటం, కోపం వచ్చినప్పుడు మనిషి దేహంలో ఏదో ఒక మార్పు కనిపిస్తుంది. కోపాన్ని ప్రదర్శించేటప్పుడు ఇటువంటి మార్పులు ఉంటాయి. సాధారణ మనుషులకు కోపం వెల్లడయ్యేదిట్లా. అదే మహాత్ములకైతే కోపం ఇలా బయటపడదు.

అది మూడో కన్నుగా వస్తుంది. సత్యాగ్రహం వస్తుంది.

మనమందరం ఏం చేస్తాం....కోపాన్ని ద్వేషంగా మారుస్తాం. అర్థం పర్థం లేని ఆవేశంతో గతి తప్పి ప్రవర్తిస్తాం.

ఆ తర్వాత మన కోపానికి మనమే సిగ్గుపడతాం. ఇబ్బందిగా ఫీలవుతాం. అణచివేసిన కోపం/ద్వేషం (Suppressed anger is hatred) అని చెప్తారు. అందుకే కోపాన్ని పాపమని పెద్దలు చెప్తుంటారు.

కోపమూ ద్వేషమూ కలిస్తే పాపం..

కోపమూ ప్రేమా కలిస్తే పుణ్యం

అనీతి పట్ల కోపం వస్తోందా....దానితో ప్రేమ అనే వేడిని కలపాలి. అది సత్యాగ్రహం అవుతుంది. ఆ అద్భుతాన్ని ఆచరించి చూపిన వారు గాంధీ మహాత్ముడు. కనుక కోపాన్ని ద్వేషించకండి. దానిని అర్థం చేసుకోవాలి.

కోపమూ ప్రేమా కలిస్తే పుణ్యమని చెప్తారు. అందువల్లే పలువురు దంపతులు పుణ్యం చేసారని అంటుంటారు సరదాగా. ఈ రెండింట్లో ఒకటి కోపం. మరొకటి ప్రేమ.

కోపం రాకూడదనే అనుకుంటాం. కానీ మనకు తెలియకుండానే కోపం వచ్చేస్తుంది.

ఒకడు తిన్నగా వచ్చి మన జేబులో చెయ్యి పెట్టి ఏదన్నా తీసుకుంటే చటుక్కున కోపం రావడం సహజం. ఆ సమయంలో మనమెంతలా నియంత్రించాలనుకున్నా కుదరదు. మన చేతిలో ఏమీ ఉండదు. అలాకాకుండా ఇదిగో మరో పది రూపాయలు తీసుకో అని అంటామా.

ఒరతను అయినదానికీ కానిదానికీ కోపంతో ఊగిపోయేవాడు.

అతనికి కొందరు ముక్కోపి అని పేరు పెట్టారు.

ఒకరోజు అతనిని వెతుక్కుంటూ ఒకడొచ్చాడు.

ఆ వచ్చిన మనిషికి అతనే ముక్కోపి అని తెలీదు. కనుక ఈ ఊళ్ళో ముక్కోపి అని ఒకరున్నారట...అతను ప్రతి దానికీ కోప్పడుతుంటాడట. ఎవరెవరినో అడిగాను. కానీ ఎవరూ తమకు తెలీదని తప్పుకుంటున్నారు. మీరైనా తెలిస్తే చెప్పండి ...అతనిని చూస్తాను అని చెప్పాడా మనిషి.

అతని మాటలకు ముక్కోపి నాకూ తెలీదు అని కోపంగా అరిచాడు.

**– యామిజాల జగదీశ్**

# చరిత్రలో ఈ రోజు (మే 14)

**సంఘటనలు:**

1607: జేమ్స్‌టౌన్ (వర్జీనియా), అమెరికా లోని ఆంగ్లేయుల మొట్టమొదటి శాశ్వత నివాస కేంద్రం.

1759: సలాబత్ జంగ్ ఆంగ్లేయులతో సంధి చేసుకొని గుంటూరు తప్ప ఉత్తర సర్కారు జిల్లాలన్నింటిని ఆంగ్లేయుల పరం చేశాడు.

1796: ఎడ్వర్డ్ జెన్నర్ తను కనిపెట్టిన ఆటలమ్మ అని, అమ్మవారు అని పిలవబడే స్మాల్‌పాక్స్‌కి మందును, మొదటిసారిగా ప్రజలకు వేయటం మొదలుపెట్టాడు.

1811: స్పెయిన్ దేశం నుంచి పరాగ్వే దేశం స్వాతంత్ర్యం పొందింది. (పరాగ్వే జాతీయదినం).

1842: 'లండన్ ఇల్లస్ట్రేటెడ్ న్యూస్' మొదటి సంచిక విడుదలయ్యింది.

1845: 'ఉట్రెచ్ట్–అర్నెం' రైల్వే ప్రారంభమయ్యింది.

1853: 'గెయిల్ బోర్డెన్' తను కనిపెట్టిన 'కండెన్స్‌డ్ మిల్క్' చేసే పద్ధతిని పేటెంట్ గా పొందాడు.

1862: స్విట్జర్లాండ్కి చెందిన 'అడాల్ఫ్ నికోలె' 'క్రోనొగ్రాఫ్' ని పేటెంట్ గా పొందాడు.

1900: రెండవ ఒలింపిక్ క్రీడలు ఫ్రాన్సు రాజధాని పారిస్లో ప్రారంభమయ్యాయి.

1904: మూడవ ఒలింపిక్ క్రీడలు అమెరికా లోని 'సెయింట్ లూయిస్' నగరంలో జరిగింది. (అమెరికా లో, ఇవే మొదటి ఒలింపిక్ క్రీడలు

1908: ప్రయాణీకులతో మొదటి విమానం ఎగిరిన రోజు

1910: కెనడా వెండితో తయారుచేసిన 'డాలర్ నాణెము' లను అధికారికంగా విడుదల చేసింది.

1921: ఫ్లోరెన్స్ అల్లెన్, మొదటి మహిళా న్యాయమూర్తి, ఒక మనిషికి మరణ శిక్ష విధించింది (అమెరికా).

1935: లాస్ ఏంజెల్స్ నగరంలో 'గ్రిఫిత్ నక్షత్రశాల (ప్లానెటోరియం) ' ను ప్రారంబించారు. (ఇది అమెరికాలో మూడవది).

1940: నెదర్లాండ్స్ లోని రోటర్‌డాం నగరం మీద నాజీలు బాంబులు వేయగా 600 నుంచి 900 మంది ప్రజలు మరణించారు. నెదర్లాండ్స్ జర్మనీకి లొంగిపోయింది.

1948: ప్రత్యేక దేశంగా ఇజ్రాయెల్ ఏర్పడిరది. 'డేవిడ్ బెన్ గురియన్' ప్రధానమంత్రి.

1948: ఇజ్రాయెల్ రేడియో స్టేషను 'కోల్ ఇజ్రాయెల్' మొదటిసారిగా తన ప్రసారాలను మొదలుపెట్టింది.

1948: ఇజ్రాయెల్ దేశాన్ని, అమెరికా గుర్తించింది.

1948: అమెరికా, అణుబాంబును 'ఎన్వెటక్' అనే చోట, వాతావరణంలో పేల్చి పరీక్షించింది.

1955: అమెరికా అణుబాంబును పసిఫిక్ మహా సముద్రంలో పేల్చి పరీక్షించింది.

1955: కమ్యూనిష్టు దేశాల మధ్య వార్సా ఒప్పందం కుదిరింది. (కమ్యూనిష్టు దేశాలంటే – సోవియాట్ యూనియన్, అల్బేనియా, బల్గేరియా, చెకొస్లొవాకియా, తూర్పు జర్మనీ, హంగరీ, పోలాండ్, రుమేనియాలు)

1960: మనుషులు లేని రోదసీ నౌకను రష్యా దేశం (పాత యున్కెటెడ్ సోవియట్ సోషలిస్టు రష్యా) రోదసీ లోకి పంపింది.

1962 అమెరికా అణుబాంబును క్రిస్ట్‌మస్ దీవులలోని, వాతావరణంలో పేల్చి, పరీక్షించింది.

1965: చైనా తన రెండవ అణుబాంబును పేల్చి పరీక్షించింది.

1965: అమెరికా అణుబాంబును నెవడా పరీక్షా కేంద్రంలో పేల్చి, పరీక్షించింది.

1968: చెకొస్లొవేకియా ప్రభుత్వం, 'అలెగ్జాండర్ డుబ్‌సెక్' నాయకత్వంలో, సరళీ కరణ సంస్కరణలు మొదలు పెట్టింది.

1968 : 60వ దశకములో చైనా, పాకిస్తాన్ లతో యుద్ధాల తర్వాత సైనికులేకాక సామాన్య పౌరులు కూడా సుశిక్షితుల్కె అప్రమత్తంగా ఉండటం అవసరమని గ్రహించి, భారత ప్రభుత్వం పౌర రక్షణ సంస్థను చట్టబద్ధం చేసింది.

1969: 'గర్భస్రావం', 'గర్భనిరోధం' కెనడా దేశంలో చట్టబద్ధమయ్యాయి.

1973: లండన్లో బంగారం ఔన్సు ధర 102.50 అమెరికన్ డాలర్లకు పెరిగి, రికార్డు స్థాపించింది.

1973: మొదటి రోదసీ కేంద్రం, స్కైలాబ్ను రోదసీలోకి ప్రయోగించారు.

1973: అమెరికా సుప్రీం కోర్టు అమెరికా సైన్యంలోని మహిళలకు సమాన హక్కులు కల్పించింది.

1975: అమెరికా అణుబాంబును నెవడా పరీక్షా కేంద్రంలో పేల్చి, పరీక్షించింది.

1981: 'నాసా' రోదసీ నౌక 'ఎస్–192' ని రోదసీ లోకి ప్రయోగించింది.

1986: నాజీ ల పాలనలో క్షణక్షణం అనుభవించిన, భయంకరమైన, బాధాకరమైన రోజులను 'అన్నే ఫ్రాంక్' అనేబాలిక రాసిన దినచర్య పుస్తకం'అన్నే ఫ్రాంక్ డైరీ' ని 'ఇన్స్టిట్యూట్ ఫర్ వార్ డాక్యుమెంట్స్' పూర్తిగా ప్రచురించింది.

1989: చైనా లోని 'తియాన్మెన్ స్క్వేర్' లో 'ప్రజాస్వామ్యహక్కుల' కోసం ప్రదర్శన జరిగింది.

1995: 14వ దల్కెలామా 6 సంవత్సరాల 'గెధున్ చోక్యి నీమా' (జననం :1989 ఏప్రిల్ 25) ను 'పంచన్‌లామా' 11వ అవతారంగా ప్రకటించాడు.

2004: ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చారు.

2012: డాలరుతో రూపాయి మారకం విలువ అతి తక్కువగా రూ 53.96 కి పడిపోయింది.

**జననాలు:**

1900: హాలహర్వి సీతారామరెడ్డి, రాయలసీమకు చెందిన రాజకీయనాయకుడు, స్వాతంత్ర్యసమరయోధుడు

1926 : నూతి విశ్వామిత్ర, నిజాం నిరంకుశ పాలన వ్యతిరేక ఉద్యమకారుడు .

1987: మధురిమ, తెలుగు, మలయాళ, హిందీ చిత్రాల నటి

**మరణాలు:**

1574: గురు అమర్ దాస్ సిక్కుల మూడవ గురువు

1956: చందాల కేశవదాసు, గీత రచయిత, నటుడు, గాయకుడు, హరికథా కళాకారుడు,, నాటకకర్త.

2022: ఆండ్రూ సైమండ్స్, ఆస్ట్రేలియాకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు.

## పంచాంగం

బుధవారం 14-5-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. విదియ రా. 2.30 |
| నక్షత్రం | : అనూరాధ ప. 11.47 |
| వర్జ్యం | : సా. 5.56 ల 7.42 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# మాజీ సర్పంచ్‌కు ఘన నివాళి



**విశాఖ సమాచారమ్ / కొవ్వూరు నియోజకవర్గ ప్రతినిధి కొల్లి. చిన్నబాబు :-** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో మాజీ ప్రెసిడెంట్ మల్లిపూడి చిన్న రాములు మృతి పట్ల నియోజకవర్గంలో రాజకీయ పార్టీల నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేస్తూ నివాళులర్పించారు.

# ధాన్యం కొనాలంటూ రైతుల ఆందోళన



**తాళ్లపూడి/కొవ్వూరు:** 'ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనడంలేదు. మిల్లర్ల వద్దకు తీసుకువెళితే టార్గెట్ పూర్తయిందని చెప్పి తీసుకోవడం లేదు. మరి మేం పండించిన ధాన్యాన్ని ఏం చేయాలి..' అంటూ తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళు నిలిపివేయడాన్ని నిరసిస్తూ కొవ్వూరు సమీపంలోని గామన్ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై ధాన్యం లోడు ట్రాక్టర్లను నిలిపి ఆందోళన చేశారు. కొవ్వూరు, తాళ్లపూడి మండులాల రైతులు మండుటెండలో రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం చేయాలని, తమ వద్ద ఉన్న రబీ ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని నినాదాలు చేశారు.


ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ వద్ద ధాన్యం కొనలేని స్థితిలో ప్రభుత్వం ఉందా.. అని మండిపడ్డారు. నియోజుజకవర్గంలో ఇంకా 5వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉందని చెప్పారు. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళనకు దిగామని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట స్యుదీర్, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, కొవ్వూరు ఆర్‌డీవో రాణి సుస్మిత, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి.రాధిక వచ్చి 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వుడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతుల ఆందోళనతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

## సెయింట్ లూక్స్ నర్సింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నగరంలోని ఎండాడలో గల సెయింట్ లూక్స్ నర్సింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. నర్సులకు ఆరాధ్య దైవమైన ఫ్లోరెన్ సన్ నైటింగేల్ 205వ జన్మదినాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో విజయా లూక్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక బృందం ఎండాడలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో డాక్టర్లు, ప్రొఫెసర్లు, పాల్గొని నర్సింగ్ సేవలను కొనియాడారు. రంగానికి వెన్నెముక లాంటిదని విజయా లూక్ సంస్థ కరస్పాండెంట్ డాక్టర్ మమతా ప్రసాద్ ప్రశంసించారు విశాఖపట్నంలో మొట్టమొదటి ప్రైవేట్ నర్సింగ్ కళాశాల సెంట్ లూక్స్ కళాశాలయని దీన్ని ప్రారంభించిన దివంగత రెవరెండ్ డాక్టర్ ఎం.పీటర్సన్ లూక్ అని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో సెయింట్ లూక్స్ కళాశాల కరస్పాండెంట్ ప్రీతంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమల్లి ప్రొఫెసర్ ఓషన్ లీ, డాక్టర్ సుహాసిని, అశ్వని కుమారి, తదితరులు పాల్గొన్నారు. అత్యుత్తమ సేవలందించిన పలువురు నర్సులను ఈ సందర్భంగా సత్కరించారు. కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాల అందజేత



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** మాకవరపాలెం మండలానికి చెందిన పిపి అగ్రహారం ద్వారపు లక్ష్మి, కే తూటిపాల పైల సత్యవతి, అప్పన్నదొరపాలెం ఎత్తుల రాము, గిడుతూరు సుకల గోపి అనే ఎన్‌ఆర్‌జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలను రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం నాడు నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, పంచాయతీలలో వ్యవసాయ ఆధారిత పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు మేలు చేసే పనులు చేపట్టాలని సూచించారు. అలాగే, నియమితులైన ఫీల్డ్ అసిస్టెంట్లు తమ బాధ్యతల పట్ల నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఛాయసుధ, ఈఓ పిఆర్‌డీ సీతామహాలక్ష్మి, ఏపీఓ కాశీ, మాకవరపాలెం మండల టిడిపి అధ్యక్షులు ఆర్‌వై పాత్రుడు, శెట్టి పాలెం సర్పంచ్ అల్లు నాయుడు, మాజీ సర్పంచ్ ఎస్‌విఎన్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లింపులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

- కాళీ క్యారేజీలతో కూలీలు వినూత్న రీతిలో ఆందోళన
- పనిచేసిన వారికి కూలీ లేదు, ఉద్యోగులకు జీతాల్లేవ్



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉపాధి హామీ బకాయిలు చెల్లింపులో ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం చేస్తు ఇందులో పని చేస్తున్న ఉద్యోగులకు సైతం జీతాలు తెల్లించడం లెదని దీని పర్యావసానం తీవ్రంగా ఉంటుందని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు. మంగళవారం అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తిమిరాం, వెంకటరాజుపురం గ్రామల్లో ఉపాది కూలిలతో సమావేశం ఎర్పాటు చేసి, కానీ క్యారేజీలతో పట్టుకొని వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. అనంతరం మాట్లాడారు, ఉపాధి హామీ పథకం అమలు అస్తవ్యస్తంగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా. 27 లక్షల శ్రామికుల కుటుంబాలకు రూ. 800 కోట్ల మేర కూలీ డబ్బులు బకాయిలుండటంతో పేదలు ఆకలితో అల మటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పథకం కింద పని చేసే దాదాపు 15 వేల మంది ఉద్యోగులు, సిబ్బంది మూడు నెలలుగా వేతనాలు అందక విలవిల్లాడిపోతున్నారని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు దొరకని ప్రస్తుత వేసవి రోజుల్లో ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవించే పేదల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు నిబంధనల ప్రకారం.. ఉపాధి హామీ పథకం పనుల్లో పనిచేసే కూలిలకు 15 రోజుల లోపే వారి పనికి సంబంధించిన కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అయితే, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 27 లక్షల పేద కుటుంబాలకు సంబంధించిన 39 లక్షల మంది పేదలకు రెండు నెలలుగా చేసిన పనులకు కూలీ డబ్బులు చెల్లించ లేదని తెలిపారు. ఇలాగైతే ఎలా బ్రతకలానాంటు కూలీలు ఆందోళన చేందుతున్నారని తెలిపారు. మరోవైపు. మెటీరి యల్ కేటగిరిలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, తదితర పనులు చేసిన వారికి రూ. 2,500 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని అధికార వర్గాలే పేర్కొన్నాయని తెలిపారు. మరోవైపు ఉపాధి హామీ పథకం కార్యక్రమాల పర్య వేక్షణకు మండల కంప్యూటర్ సెంటర్ల (ఎంసీసీ) లో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏ) పిల్డ్ అస్టేట్లు మొదలు రాష్ట్ర స్థాయి కార్యాలయంలో పనిచేసే దాదాపు ఏడు వేల మంది వివిధ స్థాయిల ఉద్యోగుల వరకు ఫిబ్రవరి నెల నుండి వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదని తెలిపారు గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పథకం పను లను నిత్యం పర్యవేక్షించే ఫీల్డు అసిస్టెంట్లకు, రాష్ట్ర స్థాయి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే కొన్ని కేటగిరీల ఉద్యోగులు 8 వేల మందికి మార్చి నెల నుంచి వేతనం ఇవ్వలేదన్నారు మొత్తంగా దాదాపుగా 15 వేల మందికి జీతాలు ఇవ్వక పోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మితిమీరిన అధికార పార్టీ నేతల ఆగడాలు గత ఏడాది జూన్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలకు పనులు కల్పించే ఉపాధి హామీ పథకం అమలులో రాజకీయ జోక్యం మితి మీరిపోతోందని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్ర బాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే అప్పటిదాకా గ్రామాల్లో ఉపాధి పథకం ఫీల్డు అసిస్టెంట్లుగా పనిచే స్తున్న వారిలో అత్యధికులను ఏకపక్షంగా తొలగించి, ఆస్థానాల్లో కూటమి పార్టీల సానుభూతిపరులను నియమించారని అన్నారు కోన్ని. గ్రామాల్లో పార్టీల వారీగా పనులు కేటాయిస్తున్నారని ఎన్నో ఘటనలు రుజువు చేశాయని తెలిపారు. కేవలం అధికార పార్టీకి అనుకూలంగా ఉండే వారికి మాత్రమే పనులు కల్పించాలని ఒత్తిళ్లు వస్తున్నాయని తెలిపారు ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడు లేవని చేసిన పనులకు వెంటనే బిల్లులు చేల్లించాలి డిమాండ్ చేసారు ఉపాధి పరిరక్షణకు పెండింగ్ భకాయిలు చేల్లింపులకు ఈనెల 20 న ఉపాధి పనులు బంద్ చేస్తామని దీనిలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పల్గోని జయప్రదం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో అదిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గోన్నారు.

# జన్మదినం సందర్భంగా తల్లిదండ్రుల విగ్రహాల ఏర్పాటు

## విగ్రహాలను ఆవిష్కరించిన సభాపతి అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** నర్సీపట్నంలోని ప్రముఖ వ్యాపారవేత్త జాలుమూరి బంగారాజు తన 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని, తల్లిదండ్రులపై మమకారంతో ఆయన తల్లిదండ్రులైన స్వర్గీయ జాలుమూరి జోగారావు, తల్లి జాలుమూరి నూకరత్నం ల విగ్రహాలను ఏర్పాటు చేశారు. మంగళవారం ఈ విగ్రహాలను రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనకు అభిమాన పాత్రుడైన బంగారాజుకు 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ జాలుమూరి జోగారావు నర్సీపట్నంలో వ్యాపార రంగంలో శ్రీకారం చుట్టిన ప్రముఖులని, ఆయనకు తాతగారు లత్సాపాత్రుడు కుటుంబంతో కలిగిన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా పేదల కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, జాలుమూరి బంగారాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మరో పేరు "వాసుపల్లి"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మానవత్వానికి నిజమైన నిదర్శనం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్. వైయస్సార్సీపినీ అనుసరిస్తూ చేస్తున్న ఆయన సేవలో కులం , మతం పార్టీలో చూడకుండా పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తూ చేయూతనందిస్తున్నారు. 34 వ వార్డు భూపేష్ నగర్ వాసి పెళ్లి జరిగి ఆరు నెలలకే ఫ్లెక్సీ కడుతూ పడిపోయి చనిపోయిన జన సైనికుడు కడితిరాజు (26) ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆయన భార్యకు వాసుపల్లి గణేష్ కుమార్ సొంత నిధులతో రూ. 10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. . ఏ సహాయం కావాలన్నా తన వద్దకు రావాలని, లావణ్యకు ఉద్యోగం అవకాశం కల్పిస్తానని ధైర్యం నింపారు. కార్యక్రమంలో సౌత్ మున్సిపల్ విభాగం అధ్యక్షురాలు మరియు 34 వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, 29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతల మాణిక్యాలరావు, 33వ వార్డ్ అధ్యక్షులు ముత్తబత్తుల రమేష్, 35వ వార్డ్ అధ్యక్షులు ఆలూపన కనకా రెడ్డి, సౌత్ బూత్ కమిటీ మరియు 39 వ వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్, ఎర్నిమాంబ ఆలయ చైర్మన్ లండ రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డుగా ఉందని పసిగుడ్డును చంపేశారు



పిఠాపురం: పాపం పుణ్యం తెలియని పసికందును తమకు అడ్డు వస్తుందనే కారణంగో కడతేర్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయినట్లు పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ తెలిపారు. పిఠాపురం జగ్గయ్య చెరువు కాలనీలో ఇటీవల పసికందును హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను సోమవారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. కేసు వివరాలను పిఠాపురం పట్టణ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ కేసులో చనిపోయిన యశ్విత తల్లి అయిన పసుపులేటి శైలజ నరసింగపురానికి చెందిన పెదపాటి సతీష్‌ను ప్రేమించి ఇరు కుటుంబాలకు ఇష్టం లేకపోయినా వివాహం చేసుకున్నారు. 2024లో వారికి పాప యశ్విత జన్మించింది. వివాహం అయినప్పటి నుంచి భర్త తనను అత్తగారింటికి తీసుకెళ్లలేదని, పాప పుట్టిన తర్వాత భర్త కుటుంబ సభ్యులు చూడ్డానికి రాలేదని, తన భర్త కూడా తనతో మునుపటిలా సఖ్యతగా ఉండడం లేదని శైలజ ద్వేషం పెంచుకుంది. తన తల్లిదండ్రులు చూసిన సంబంధం కాదని, వేరే కులానికి చెందిన సతీష్‌ను వివాహం చేసుకోవడం ఆమె తల్లి పసుపులేటి అన్నవరానికి మొదటి నుంచి ఇష్టం లేకపోవడంతో సతీష్‌కు పుట్టిన యశ్వితను అడ్డు తొలగిస్తే శైలజకు రెండో పెళ్లి చేయవచ్చనే ఉద్దేశంతో ఆ తల్లి ఉంది. దీంతో ఇద్దరూ కలిసి పసికందును అడ్డు తొలగించుకోడానికి పథకం వేశారు. అందులో భాగంగా ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత 5 నెలల వయసు గల యశ్వితను వారి ఇంటిలోనే వారిద్దరూ పీక నొక్కి చంపేశారు. అనంతరం పాప మృతదేహాన్ని ఇంటి వెనక గల నీటి బావిలో పడవేశారు. అనంతరం హత్యను కప్పిపుచ్చడానికి పాపకు ఎవరో మాంత్రికుడు చేతబడి చేసి చంపి ఉంటాడని నమ్మించి కేసును తప్పుదోవ పట్టించడానికి వారి గుమ్మం ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయ పెట్టి గుట్టుచప్పుడు కాకుండా కొంతసేపు నిద్ర పోయినట్లు నటించారు. అనంతరం లేచి తమ పాపను ఎవరో ఎత్తుకు పోయారంటు పెద్దగా కేకలు వేస్తూ హడావుడి చేసి జనాన్ని నమ్మించే ప్రయత్నం చేశారు. ఏమీ తెలియనట్లు నటిస్తూ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పాప ఆచూకీ కోసం గాలించగా వారి ఇంటి పక్కనే ఉన్న బావిలో పాప మృతదేహం లభించింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌లతో ఆధారాలు సేకరించారు. పాప తల్లి శైలజ, అమ్మమ్మ పసికందును చంపి నూతిలో పడవేసి క్షుద్ర పూజల నాటకం ఆడినట్లు సాంకేతిక ఆధారాల సహాయంతో గుర్తించామన్నారు. పాప తండ్రి సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఈ కేసులో నిందితులు ఇద్దరిని సోమవారం అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించినట్టు ఆయన తెలిపారు.

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ - సోషల్ (స్కూల్ అసిస్టెంట్)

### ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం(1900-1950)

**10 వ తరగతి**

25. జర్మనీలో నాసిజం పార్టీను హిట్లర్ స్థాపించాడు హిట్లర్ పార్టీ గుర్తు స్వస్తిక్..
26. ' ది రైజ్ అండ్ ఫాల్ ఆఫ్ థర్డ్ రీచ్ ' రాసింది – డబ్ల్యు.షిరెర్
27. నాజీలు రహస్య పోలీసు బృందాన్ని గెస్టాపో అంటారు.
28. జర్మనీ రాజధాని బెర్లిన్.
29. మార్షల్ ప్రణాళిక అమెరికా దేశంలో అమలు చేయబడింది.

**వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు**

1. 20వ శతాబ్దం ఆరంభంలో మంచూ వంశ చక్రవర్తులు చైనాని పాలించేవారు.
2. మంచూ సామ్రాజ్యాన్ని కూలదోసి సన్ యెట్- సెన్ ( 1866- 1925) 1911 లో గణతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేశాడు .ఈయనను ఆధునిక చైనా నిర్మాతగా పరిగణిస్తారు
3. సన్ యెట్ సన్ కార్యక్రమాన్ని 'మూడు సిద్ధాంతాలు' అంటారు. అవి: జాతీయతా వాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం.
4. చైనా దేశాన్ని ఐక్యం చేయడానికి ' గుయోమిండాంగ్ (జాతీయ ప్రజా పార్టీ, దీన్నే కే ఎంటి అనేవాళ్ళు ) , చైనా కమ్యూనిస్టు పార్టీ (సీసీపీ) ఆవిర్భవించాయి.
5. సన్ యెట్ సన్ చనిపోయిన తర్వాత గుయోమిండాంగ్ నాయకుడిగా చియాంగ్ కైషేక్(1887- 1975 )ఎన్నికయ్యాడు.
6. చైనాలో పెకింగ్ విశ్వవిద్యాలయం 1902లో ఏర్పడింది.
7. 1921లో చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది.
8. కొమిన్ టర్న్ ను లెనిన్ వంటి నాయకులు 1918 మార్చిలో స్థాపించారు.
8. లాంగ్ మార్చ్ (1934-35)ను నిర్వహించినది – మావో జెడాంగ్.
9.నూతన ప్రజాస్వామ్యం అన్న సిద్ధాంతం పై 1949లో చైనా ప్రజ0ల గణతంత్ర ప్రభుత్వం ఏర్పడింది.
10. 1931 నాటికి వియత్నాం ప్రపంచంలో అతిపెద్ద బియ్యం ఎగుమతి దారుగా ఎదిగింది.
11. వియత్నం లో 1920లో విద్యార్థులు ఏర్పాటు చేసిన పత్రిక ఏది? అన్నా మీన్ స్టూడెంట్.
12. 1930 లో హెూ చి మిన్ వియత్నాం కమ్యూనిస్టు పార్టీ (వియత్నం కాంగ్ సాన్ డాంగ్ )ని ఏర్పాటు చేశాడు .తర్వాత దీని పేరు ఇండో- చైనీస్ కమ్యూనిస్టు పార్టీగా మార్చాడు.
13. 1940లో జపాన్ వియత్నాంను ఆక్రమించింది.
14.. వియత్నాం స్వాతంత్ర సమితిని ఏమని పిలుస్తారు- వియత్ మిన్
15. తైవాన్ జపనీయుల నుంచి 1945లో హనాయిని స్వాధీనం చేసుకుంది.
16. వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రంగా ఏర్పడింది . దానికి హెూ చి మిన్ చైర్మన్ అయ్యాడు.
17. తైవాన్ లో 1954లో డీన్ బీన్ ఫు వద్ద ఫ్రెంచి ఓడిపోయింది.
18. 1975 ఏప్రిల్లో 'జాతీయ విముక్తి సమాఖ్య' అధ్యక్ష భవనాన్ని స్వాధీనం చేసుకుని వియత్నాంలను ఒకటిగా చేసారు.
19. నైజీరియాను బ్రిటిష్ వారు ఏర్పరిచారు.
20. నైజర్ నది వ్యవస్థ కింద వివిధ తెగలు ఉంటున్న వేరు వేరు ప్రాంతాలను ఒకటిగా చేయడం ద్వారా దీనిని ఏర్పాటు చేశారు.
21. ఉత్తర నైజీరియాలో హౌసా ఫులాని ప్రజలు అధికంగా ఉన్నారు.
22. ఆగ్నేయ నైజీరియాలో ఈబో తెగ, నైరుతి భాగంలో యెరుబా తెగల ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు.
23. తీర ప్రాంతాలపై 1861లో బ్రిటన్ తన పాల నను ఏర్పాటు చేసింది.
24. నైజీరియా జాతీయ ప్రజాస్వామిక పార్టీ ని 1923లో హెర్బర్ట్ మకాలే స్థాపించాడు.
25. 1936లో ఎన్ నంది అజికివే అనే వ్యక్తి నైజీరియా యువ ఉద్యమాన్ని స్థాపించాడు.
26. 1944లో మకాలే, ఎన్. వై ఎం నాయకుడు నంది అజికివే కలసి నైజీరియా, కామెరూన్ ల జాతీయ సంఘాన్ని ఏర్పాటు చేసినారు.
27. 1963 అక్టోబర్ 1న నైజీరియా స్వాతంత్రం పొందింది.
28. సుదీర్ఘ సైనిక నియంతృత్వ పాలన తర్వాత 1999లో నైజీరియా ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఎన్నుకుంది.
29. ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త కెన్ సారో వివానీను మిలటరీ ప్రభుత్వం మరణ శిక్ష విధించింది.

– డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి
విశాఖ సమాచారమ్ 9553574250

# పిడుగు పాటుకు నాలుగు గేదె దూడల మృతి



**గోపాలపురం:** మండల కేంద్రమైన గోపాలపురంలో సోమవారం పిడుగు పడడంతో నాలుగు గేదె దూడలు మృతిచెందాయి. గోపాలపురం గ్రామానికి చెందిన అక్కాబత్తుల వెంకటేశుకు చెందిన పొలంలో నాలుగు గేదె దూడలకు సమీపంలో పిడుగు పడటంతో ఆ ధ్వనికి అవి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. గోపాలపురం నుంచి జగన్నాథపురం వెళ్లే రోడ్డులో భారీ వృక్షాలు నేలకొరగడంతో సుమారు ఆరు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ ఈదురుగాలులు వీచాయి. గోపాలపురం నుంచి కొయ్యలగూడెం వెళ్లే జాతీయ రహదారి మాతంగమ్మ మెట్ట వద్ద భారీ వృక్షం నేలకొరగడంతో అటు మూడు కిలోమీటర్లు, ఇటు మూడు కిలో మీటర్ల మేర ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు నాలుగు గంటలపాటు ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. విద్యుత్ వైర్లపై చెట్టు పడటంతో వాటిని తొలగించడానికి సిబ్బంది అవస్థలు పడ్డారు. సుమారు రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

# నాటు తుపాకులతో వేటగాళ్ల హల్‌చల్



**ఏలూరు:** నాటుతుపాకులతో వేటగాళ్లు హల్‌చల్ చేస్తున్నారు. ప్రతిరోజు ఆక్వా చెరువులపై పిట్టలు కొట్టేందుకు తుపాకులను విచ్చలవిడిగా వాడుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఉండి, అర్తమూరు తదితర గ్రామాలతోపాటు ఆకివీడు, కాళ్ళ, పాలకోడేరు, భీమవరం రూరల్ మండలాలు, ఏలూరు జిల్లాలోని గణపవరం, నిడమర్రు మండలాల్లోను ఇదే విధంగా నాటు తుపాకులు దర్శనమిస్తున్నాయి. పట్టపగలే వాహనాలపై తుపాకులను చేతపట్టుకుని తిరుగుతున్నా పోలీసులు గానీ, ఇతర అధికారులు గానీ ఎవరూ పట్టించుకోడం లేదంటూ సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. తుపాకీ గురితప్పితే తమ పరిస్థితి ఏంటని ఆయా మండలాల్లోని ప్రజలు, వ్యవసాయ కూలీలు ఆందోళన చెందుతున్నారు.

**ఇది నేరం కాదా?**

నాటు తుపాకీలతో కేవలం పిట్టలనే కాలుస్తున్నారా.. లేక మరేదైనా జరుగుతుందా.. తుపాకుల సరఫరా ఎక్కడ నుంచి జరుగుతుంది అంటూ పలువురు వీటిపై ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా ఈ నాటు తుపాకులతో ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల నుంచి వేటగాళ్లు ఇంత బహిరంగంగా ఎలా వస్తున్నారు? వారికి రూ.30 వేలు నుంచి రూ.40 వేలు జీతాలు ఎలా ఇస్తున్నారు?ఇదేమీ నేరం కాదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

# సీతం కళాశాలలో 'ఇ-గేమ్' పుస్తకావిష్కరణ

**విజయనగరం :** సీతం కళాశాలలో 'ఈ-గేమ్ (ఎ డిఫరెంట్ అప్రోచ్ టు లెర్న్ ఇంగ్లీష్ విత్ ఫన్) అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పౌరులు, వీరమరణం పొందిన సైనికులకు తొలుత ఘనంగా నివాళులర్పించి వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీ, సత్య సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ ఇ-గేమ్ (ఇంగ్లీష్ గ్రామర్ ఆక్సిస్ మేడ్ ఈజీ) పుస్తకం ద్వారా విద్యార్థులు సులభంగా, తర్కబద్ధంగా, సరదాగా ఇంగ్లీష్ గ్రామర్ నేర్చుకోగలుగుతారన్నారు. ఇందులో స్వష్టిప్స్ అనే 7 ప్రధాన అంశాల (వాక్యాలు, క్రియలు, ఆర్టికల్స్, స్పీచ్ భాగాలు, కాలాలు, ప్రశ్నార్థకాలు%-%ఆదేశాలు, పొజిషన్ మార్కులు)తో పాటు అడ్వాన్స్‌డ్ గ్రామర్, ప్రశ్నా బ్యాంకులు, రిడిల్స్, పాల్ప్స్ వంటి వర్డ్ గేమ్‌లు, ఎక్సలునీమ్, వెర్బనీమ్, ఫ్యాక్టనీమ్, స్లింగ్, ఐథెర్, స్పెల్ స్ప్రెడ్స్ వంటి వినూత్న అంశాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ భాష అనివార్యమని, ఈ పుస్తకం ద్వారా అలవోకగా నేర్చుకోవచ్చని తెలిపారు.

**మేన్ ఆఫ్ విజ్‌డం**

సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ఈ పుస్తకం విద్యార్థులలో ఇంగ్లీష్ భాషాపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం కలిగించగలదన్నారు. రచయిత ఆర్‌యూ నరసింహాన్ని 'మేన్ ఆఫ్ విజ్‌డం' అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ%-%జీవీ రిజిస్ట్రార్ డాక్టర్ జయసుమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రచయిత ఆర్‌యూ నరసింహం పుస్తక విశేషాలను వివరించి, గ్రామర్ నేర్చే పద్ధతిని సరదాగా మార్చేందుకు ఈ పుస్తకం సహాయపడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్. మజి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, విశాఖ సాంస్కృతిక పత్రిక ఎడిటర్%-%పబ్లిషర్ శ్రీ సిరెలా సన్యాసిరావు, ఇతర కళాశాలల ఇంగ్లీష్ అధ్యాపకులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీర జవాన్ కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం: వైఎస్ జగన్



**శ్రీసత్యసాయి జిల్లా:** వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ పార్టీ తరఫున రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం ఆయన గోరంట్ల మండలం కల్లితండాలో వీర జవాన్ మురళీనాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వీర జవాను మురళీ నాయక్ జీవితం స్ఫూర్తి దాయకం అని.. ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు.

జవాను చనిపోతే రూ. 50 లక్షల రూపాయలు ఇచ్చే సంప్రదాయం తమ ప్రభుత్వం ప్రారంభించిందని.. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇదే విధానం కొనసాగిస్తోందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని వైఎస్ జగన్ తెలిపారు. దేశం కోసం పోరాడుతూ, మురళీనాయక్ వీరమరణం పొందారని.. మురళీ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉందన్నారు. మురళీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. మురళీ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది" అని వైఎస్ జగన్ అన్నారు.

# దేశ భద్రతకు షష్ఠ షణ్ముఖ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మన దేశ శ్రేయస్సు కోసం, మన దేశానికి లిదైవ సంకల్పం తోడవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తలపెట్టిన మహా సంకల్పంతో యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయకుమార్ నాయకత్వంలో 100 మంది జన శ్రేణులతో కలసి తమిళనాడులోని మధురైలో ఉన్న ప్రాముఖ్యమైన మధుర మీనాక్షి దేవాలయం, తిరుపురంకుంద్రమ్ అరుల్మీగు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు (అర్చనలు, అభిషేకాలు, కల్యాణోత్సోవం) నిర్వహించారు.

ఈ సందర్భంగా సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ మన భారత దేశానికి అనుకోని పరిస్థితుల్లో ఏర్పడిన లిఆపరేషన్ సింధూర్‌లి జరిగిందని, ఈ లాంటి ఉధృక్త పరిస్థితుల నేపథ్యంలో మన త్రివిధ దళాలకు, దేశ ప్రధాని మోడీలి గారికి బలం చేకూరాలని, రానున్న రోజుల్లో లిఎన్డీయే ప్రభుత్వంలి మరింత బల



పడాలని, మన రాష్ట్రం మన దేశం సస్యశ్యామలంగా ఉండాలని, అలా ఉండేందుకు ఈ ప్రత్యేక పూజల ఫలించాలని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు మరొక సారి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై ప్రజల నుంచి అర్జీల స్వీకరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** నియోజకవర్గంలోని సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడమే తన ముందున్న లక్ష్యం అని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం ఏవీఎన్ కాలేజీ దగ్గర 'జనవాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజవర్గ పరిధిలోని 30,36,37,38 వార్డులకు సంబంధించిన సమస్యలపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున అర్జీలను ఆయన స్వీకరించారు. ఆయా వార్డులోని ప్రధానంగా సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్లు, విద్యుత్ లైట్లు, నూతన రేషన్ కార్డులు, తదితర అంశాలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిశితంగా వింటూ వాటిని నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజవర్గాన్ని ఉన్నతంగా అభివృద్ధి చేసిన తర్వాతే ఆయా ప్రాంతాలకు వస్తానని తెలియజేశారు. ప్రజలు సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే జనవాని కార్యక్రమాన్ని చేపట్టానన్నారు. ఆయా దీర్ఘకాలిక సమస్యలను సైతం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలను అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహిస్తానని తెలియజేశారు. ప్రజలు సమస్యలను తనకు నేరుగా తెలియజేయాలన్నారు. తన పేరు చెప్పి ఎవరైనా ఆదేశాలు జారీ చేస్తే నమ్మవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, ఆయా వార్డ్ ల కార్పొరేటర్ లు, టీడీపీ, జనసేన, బిజెపి, శ్రేణులు, సిబ్బంది, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, ఆయా వార్డులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రత్యేక పూజలు





**అనపర్తి, (విశాఖ సమాచారమ్):-** బిక్కవోలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో కలిసి మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాకిస్తాన్ పై భారత్ చేస్తున్న ధర్మ యుద్ధంలో భాగంగా భారత సైనికులకు, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి భగవంతుని ఆశీస్సులు దైవ బలం మెండుగా ఉండాలని తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు ప్రాచీన ఆలయాల్లో మంత్రి కందుల దుర్గేష్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూటమి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు షష్ట షణ్ముఖ క్షేత్రాల సందర్శనలో భాగంగా బిక్కవోలులోని లక్ష్మీ గణపతి ఆలయం, కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిడదవోలు నుంచి రెండు ప్రత్యేక బస్సుల్లో జన సైనికుల తో కలిసి మంత్రి దుర్గేష్ బిక్కవోలు చేరుకున్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి బిక్కవోలు ప్రాచీన ఆలయాల్లో స్వామివారిలను దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

పూజలు అనంతరం జాతీయ పతాకాలు పట్టుకొని గుడి చుట్టూ ప్రదక్షణ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు గుణపాఠం నేర్పిన మన దేశ సైన్యంతో పాటు దేశ నాయకత్వానికి దైవ బలం, ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన అన్నారు.షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో పూజలు చేయించాలని జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇవాళ దేశ సైన్యం, దేశ నాయకత్వానికి దైవ బలం అండగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం తీసి దేశసమగ్రతను కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తుంది అని అన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గురువులకు సర్దుపోటు!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఉపాధ్యాయుల బదిలీలకు నేడో, రేపో ఉత్తర్వులు వెలువడనున్న నేపథ్యంలో స్కూళ్లలో ఎక్క డెక్కడ ఏ పోస్టులు ఖాళీ ఉన్నాయనే లెక్క తీసే పనిలో జిల్లా విద్యాశాఖ యంత్రాంగం తలమునకలై ఉంది. మంగళవారం నాటికి వాస్తవ ఖాళీలను ధ్రువీకరించాలనే ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎంఈవోలు, డీఈవో కార్యాలయ సిబ్బంది అంతా ఇదే పని లో నిమగ్నమయ్యారు. ఎంఈవోలను తన కార్యాలయానికి పిలిపించి.. వారి సమక్షంలోనే వాస్తవ ఖాళీ లను లెక్క తీసి, వాటిని ధ్రువీకరించేలా డీఈవో ప్రేమ్‌కుమార్ దృష్టి సారించారు. దీంతో సోమవారం రాత్రి కూడా డీఈవో కార్యాలయంలోనే అధికారులు, సిబ్బంది క్షణం తీరిక లేకుండా విధులు నిర్వహించారు.

**జిల్లాలో ఏడు రకాల బడులు**

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జీవోను రద్దు చేసి, దానికి ప్రత్యామ్నాయంగా జిల్లాలో ఏడు రకాల బడులు ఏర్పాటుకు అంతా సిద్ధం చేసింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో 3,158 పాఠశాలలు ఉండగా ఇక్కడి పరిస్థితుల దృష్ట్యా ఏడు రకాలుగా బడులు(ఫౌండేషన్, బేసిక్ ప్రాథమిక, మోడల్ ప్రాథమిక, యూపీ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, హైస్కూల్ ప్లస్ మోడల్ ప్రాథమిక పాఠశాలలు) కూర్పు చేసి ఇక్కడి అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు. 2024 డిసెంబర్ నాటికి స్కూళ్లలో నమోదైన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను లెక్క కట్టి, ఇందుకనుగుణంగానే ఖాళీల జాబితాలను సిద్ధం చేశారు.

**ఎస్జీటీ పోస్టుల్లో ఎస్ఏలు**

ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారుగా 596 మోడల్ ప్రాథమిక స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను కేటాయిస్తున్నారు. కాగా వీటిలో ప్రధానోపాధ్యాయుడిగా స్కూల్ అసిస్టెంట్‌ను నియమించనున్నారు. దీంతో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు గండిపడే అవకాశం ఉందని ఉపాధ్యాయులు అంటున్నారు.

**హైస్కూళ్లలో భారీగా సర్‌ప్లస్ టీచర్లు**

కొత్తగా ఏర్పాటు కాబోయే స్కూళ్లకు అనుగుణంగా పోస్టులు రేషనలైజేషన్ చేపట్టగా, హైస్కూళ్లలో భారీగా మిగులు ఉపాధ్యాయులు లెక్క తేలారు. గణితం, ఫిజికల్ సైన్సు, ఇంగ్లీష్ పోస్టుల్లో పనిచేసే వారే ఎక్కువగా మిగులుగా తేలారు. తాజా లెక్కల ప్రకారం సుమారుగా 234 మంది స్కూల్ అసిస్టెంట్లు సర్‌ప్లస్ కాబోతున్నారు. వీరందరినీ మోడల్ ప్రాథమిక స్కూళ్లలో సర్దుబాటు చేసేలా కసరత్తు చేస్తున్నారు.

**ఉపాధ్యాయుల్లో ఆందోళన**

రేషనలైజేషన్ ప్రక్రియతో ఉపాధ్యాయుల్లో గుబులు మొదలైంది. బదిలీలకు అంతా సిద్ధం చేస్తున్నప్పటికీ ఉమ్మడి జిల్లాలో భారీగా సర్‌ప్లస్‌లో ఉపాధ్యాయులు ఉండటంతో.. బదిలీల్లో ఎక్కడికి స్థానభ్రంశం కలుగుతుందోనని ఆందోళన ఉపాధ్యాయుల్లో మొదలైంది. రేషనలైజేషన్ మేరకు ఏ పోస్టులు పోతున్నాయి? ఏ పోస్టులు మిగులుతున్నాయనేది డీఈవో కార్యాలయ అధికారులు ఎప్పుడు ప్రకటిస్తారని ఉపాధ్యాయులంతా వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**భీమవరం:** ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, గ్రామాల్లో వలసలు నివారించి వ్యవసాయ కూలీలందరికీ 200 పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కలిశెట్టి వెంకట్రావు, కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన సొమ్ము కోట్లాది రూపాయలు పెండింగ్ ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని, రాజకీయ నాయకుల జోక్యాన్ని పూర్తిగా నివారించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయి సిబ్బందిపై కక్ష సాధింపులు, వేధింపులు నివారించాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# వేద అభ్యాసము కొరకు దరఖాస్తులు

**అయి భీమవరం, (విశాఖ సమాచారమ్):-** తిరుమల తిరుపతి దేవస్థానములు, శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో వేద అభ్యాసము కొరకు వైదిక బ్రాహ్మణ పిల్లల దగ్గర నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. విద్యార్థి వసతి , బోజన అన్ని ఉచితముగా లభించును. వివరములకు 7760605414,' 9951174627 నెంబర్‌లలో సంప్రదించండి.

# పార్టీ కార్యకర్తకు ఐదులక్షల చెక్కు అందజేత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తానని విశాఖ దక్షిణ నియోజక వర్గ టీడీపీ సమన్వయకర్త, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. జనవరి 7 న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జీవీఎంసీ 29 వ వార్డుకు చెందిన వురికిటి నాగేంద్ర అలియాస్ మున్న కుటుంబానికి ప్రమాదభీమా సొమ్ము ఐదు లక్షల రూపాయల చెక్కును సీతంరాజు సుధాకర్ చేతుల మీదుగా అందచేశారు.అనంతరం సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తతోపాటు వారి కుటుంబానికీ భరోసా, భద్రత లభిస్తుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు, నమ్మినవారికి అండగా ఉండే విధంగా, పార్టీ కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రమాదబీమా ప్రారంభించారన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ వురికిటి నారాయణరావు,టీడీపీ నాయకులు బత్తిన నవీన్ కుమార్, చొల్లంగి శేఖర్ ,కండిపల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయం చేయాలి

తహశీల్దార్ తో మాట్లాడుతున్న వెంకటేష్



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. భూసేకరణ ప్రభావిత గ్రామాలకు చెందిన నాయకులు, పలువురు రైతులతో కలిసి సోమవారం తహసిల్దార్ నరసింహామూర్తి దృష్టికి నిర్వాసితుల సమస్యలను తీసుకువెళ్లారు. పరిశ్రమ స్థాపన కోసం ఇల్లులు కోల్పోయిన బాధిత కుటుంబాలకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం, ఆర్ అండ్ ఆర్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, బుచ్చిరాజుపేట సర్పంచ్ కాళ్ళ శ్రీనివాస్, నాయకులు పుణ్యమంతుల బాబి, సూరిబాబు, గరికిన సింహాద్రి, రాజు, కిలాడ శ్రీను, గోవిందు, గంగరాజు, సత్తయ్య తాతాజి, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని టీచర్ మృతి



నిడదవోలు రూరల్: కుటుంబ కలహాలు, భర్త వేధింపులు తాళలేక ఉరి వేసుకుని ప్రైవేటు స్కూల్ టీచర్ మృతిచెందినట్లు సమిశ్రగూడెం ఎస్సై కె.వీరబాబు సోమవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం నిడదవోలు మండలం తాడిమళ్లకు చెందిన పంతగాని విమలకుమారి (40) తిమ్మరాజుపాలెంలో ఒక ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త వెంకట శ్రీను విజయవాడలోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. 2015లో వివాహమైన వీరికి ఇద్దరు పిల్లలున్నారు. కొంతకాలంగా భార్యాభర్తలు పలు విషయాల్లో గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి బంధువులు ఇంటికి వివాహానికి వెళ్లే సమయంలో వివాదం తలెత్తింది. దీంతో విమలకుమారి ఇంటి పైపోర్షన్‌లో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వీరబాబు పేర్కొన్నారు.

# డీసీఐ పనితీరు మార్చుకోవాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** డ్రెడ్జింగ్ కార్పొరేషన్ పనితీరుపై కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రామచంద్రన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విశాఖలోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(డీసీఐ) కార్పొరేట్ కార్యాలయాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీసీఐ వార్షిక పనితీరుపై రామచంద్రన్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. డీసీఐ పనితీరు అసంతృప్తికరంగా ఉందనీ.. కన్సార్టియం పోర్టుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. సంస్థను లాభాల బాటలో నడిపించేందుకు ప్రయత్నించాలని సూచించారు. డ్రెడ్జింగ్ మార్కెట్‌లో పోటీతత్వం పెరిగిందనీ.. దానికనుగుణంగా పనితీరు మెరుగు పరచుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా నేవిగేషన్ మార్గాల్ని నిర్వహించేందుకు డీసీఐ సహకారం ఎంతో ఉందన్న విషయం ప్రతి ఉద్యోగి, అధికారి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఐ, విశాఖ పోర్టు ఛైర్మన్ డా.అంగముత్తు, డీసీఐ ఎండీ దుర్గేష్‌కుమార్ దూబే ఇతర అధికారులు పాల్గొన్నారు.

2nd pages11.qxd 5/13/2025 8:09 PM Page 7



# అమ్మవారిని దర్శించుకున్న సమాచార శాఖ జెడి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):–** సమాచార పౌర సంబందాల శాఖ జోన్ –1 సంయుక్త సంచాలకులు వి. మణిరాం మంగళవారం శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జెడి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా పిఎంఆర్ సి కి చేరుకున్న జెడి ని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. గోవింద రాజులు, ప్రత్యేక ప్రచారం విభాగం సహాయ ప్రాజెక్ట్ అధికారి పి. రాములు ఆహ్వానం పలికారు. అనంతరం ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళలో సమాచార శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన చాయా చిత్ర ప్రదర్శన తిలకించి అభినందించారు. జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా సమాచార పౌర సంబంధ అధికారి వారి కార్యాలయం తనిఖీ చేసి అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో అధికారులు నిరంతరం కృషి చేయాలని, ఎప్పటికప్పుడు ప్రభుత్వ పథకాలపై ప్రజాభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదించాలని, విజయగాధలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా హాజరు పట్టి, రికార్డులు, బడ్జెట్ కేటాయింపులు, తదితర అంశాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అదే విధంగా సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు పి. శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు కె. సంధ్యారాణి, రికార్డు సహాయకులు కె. మోహన్ రావు, టైపిస్ట్ ఇ. శ్రీనివాస రావు, ఫోటోగ్రాఫర్ గమ్ బహదూర్, సిబ్బంది పి. వరలక్ష్మి, బి. పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై బుధవారం ఉదయం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి తెలిపారు. భారతదేశంలో శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించు నిమిత్తం రెవిన్యూ డివిజినల్ అధికారి, అనకాపల్లి వారి ఆధ్వర్యం లో జిల్లా యంత్రాంగం అనకాపల్లి జిల్లాలో గల అత్యవసర సంసిద్ధత పై పట్టణ ప్రాంతాలలో అవగాహన కల్పించేందుకు గాను తేది. 14.05.2025 న బుధవారం ఉదయం 9.30 గంటలకు గ్రీన్ హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, బైపాస్ రోడ్, జయభేరి మారుతీ షోరూం ఎదురుగ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సదరు బృందం శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడునని తెలియజేసారు.

## వైభవంగా శ్రీ గోకర్ణేశ్వర స్వామి కళ్యాణం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** పట్టణంలోని శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయం లో సోమవారం రాత్రి శ్రీ గోకర్ణేశ్వర స్వామి శ్రీమతి బాలా త్రిపుర సుందరి దేవిల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ చైర్మన్ అమరపల్లి కృష్ణాజీ, ఈవో బి మురళీకృష్ణ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ వెంకటరమణ, ధర్మకర్తలు ధవలేశ్వరపు లక్ష్మణ్, ముప్పన లింగేశ్వరరావు, చెన్నా సత్యవతి, సూర్యనారాయణ, గుండా అయ్యప్ప గుప్తా, ఆలయ ప్రధాన అర్చకులు శుద్ధపల్లి మల్లికార్జునరావు (మల్లి బాబు), ఉమామహేశ్వరరావు, బాబు, కాంద్రేగుల రామారావు, శివ భక్త కూటమి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వెంకటరమణ సత్కరించారు.

## జీపు బోల్తా, మహిళ మృతి

### పలువురికి గాయాలు
### గాయపడిన వారి పాడేరు జిల్లా హస్పటల్ తరలింపు

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగులమండలం కె కోడాపల్లి పంచాయితీ కె. కోడా పల్లి సమీపంలో మంగళవారం తెల్లవారు జామున జీపు బోల్తా మహిళ మృతి చెందగా పలువు తీవ్రంగా గాయపడ్డారు. చూడు సంఘటనలో చింతపల్లి మండలం చిన్న కొత్తూరు గ్రామానికి చెందిన పాంగి లక్ష్మి మృతి చెందగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డారు. అలాగే అదే మనలాంటి చెందిన పలువురు గాయపడడంతో వారిని పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సంఘటనపై జిమాడుగుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ అందాలకు సుందరీమణుల ఫిదా





**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):–** మిస్ వరల్డ్ లో పాల్గొనడానికి వచ్చిన 109 దేశాల కంటెస్టర్లు మంగళవారం సాయంత్రం ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ చేశారు. దాదాపు నాలుగు ప్రత్యేక బస్సుల్లో చార్మినార్ వద్దకు చేరుకున్న సుందరీమణులకు పాత బస్తీలో పాపులర్ అయిన మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలికారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా ఫొటోషూట్ నిర్వహించారు. అనంతరం చార్మినార్ సమీపంలోని చుడీ బజారులో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో వివిధ రకాల గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువుల షాపింగ్ చేశారు. హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కనహయ్యలాల్, మోతిలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కె ఆర్ కాసత్, జాజు పెరల్స్ ఏ హెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చీబే వాలే దుకాణాల్లో షాపింగ్ చేశారు. గాజులు తయారు చేసే విధానాన్ని ప పరిశీలించారు, అనంతరం సుప్రసిద్ధ చౌహన్లా ప్యాలెస్ లో ఏర్పాటుచేసే విందుకు హాజరయ్యారు. మిస్ వరల్డ్ కాంటేస్టర్లకు మెహింది వేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు అదేవిధంగా నిజామి సాంప్రదాయ దుస్తులను ధరించేలా చేశారు. దీనితోపాటు రాష్ట్రంలో వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే సినిమాలను ప్రదర్శించారు. చౌహన్లా ప్యాలెస్ లో నిజాం హ ప్రోగ్రాంహయంలో ఉపయోగించిన యుద్ధ ఆయుధాలు, గృహోపకరణ సామాగ్రి, నిజాం నవాబులు ఉపయోగించిన వివిధ రకాల వస్తువులు, ఓల్డ్ సిటీ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఫోటో ప్రదర్శనలు మిస్ వరల్డ్ కంటెస్టర్లు తిలకించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. కాగా, హైద్రాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న ఆసియా దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ బృందం సోమవారం నల్గొండ జిల్లా బుద్ధ వనాన్ని సందర్శించింది. ప్రపంచ సుందరీ మణులకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఘనంగా ఆతిథ్యమిచ్చింది.

# జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం

- కూటమి ప్రభుత్వానికి దశల వారీగా వినతులు
- అర్హులైన వారికి ఇళ్లస్థలాలు కేటాయించాలిందే
- జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌లు పనిచేస్తున్నాయని జాతీయ జర్నలిస్టుల సంఘం (ఎన్ ఏ జె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం తమ వంతు పని చేస్తా యన్నారు ! మంగళవారం అక్కయ్య పాలెం జంక్షన్ ప్రాంగణంలో ఉన్న ఒక ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన సంఘం కార్య వర్గ సమావేశం కు గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, అక్రిడేషన్లు సదుపాయం కల్పించాలని అలాగే ప్రమాధ భీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని కూటమి నాయకులకు దశల వారీగా తమ రాష్ట్ర, జాతీయ యూనియన్‌లు వినతిపత్రాలు అందజేశాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ లకు ఆయా అంశాలకు సంబంధించి తాను కూడా ఇటీవల పలు సందర్భాల్లో వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఆయా సమస్యలను కూటమి ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని ఎదురు చూస్తున్నా మన్నారు. జర్నలిస్ట్ లు సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 29 న విశాఖ వేదిక గా ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అందులో పలు తీర్మానాలు చేసి మరోసారి కూటమి ద్రుష్టికి తీసుకువెళ తామన్నారు.. విశాఖ జిల్లా అధ్యక్షులు పి. నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం నియమించిన అన్ని కమిటీల్లోనూ ప్రభుత్వం పాత్రికేయులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. అలాగే ఉమ్మడి విశాఖలో ఈ ఏడాది తమ యూనియన్ లలో సుమారు 800 మంది జర్నలిస్ట్ లు సభ్యులుగా చేరినట్లు చెప్పారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు పాటుపడుతున్నామన్నారు.

**అవార్డు గ్రహీతలకు సత్కారం**

ఇటీవలే దేశోద్ధారక, స్వాతంత్ర సమర యోధుడు, మహాత్మ గాంధీ మన్న నలు పొందిన కాశీ నాధుడు నాగేశ్వరరావు పంతులు పేరిట విశ్వ దాత అవార్డు స్వీకరించిన జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబును, మాజీ రాష్ట్రపతి జానీ జైల్ సింగ్ పురస్కారం లు పొందిన కె విశర్మ, మధురవాడ కు చెందిన ఆనంద్‌లను కార్యవర్గసభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ సమావేశంకు ఫెడరేషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు ఆర్గనైజింగ్ సెక్రటరీలు ధవలేశ్వరపు రవికుమార్, పితాని సూర్యప్రసాద్, ఉపాధ్యక్షులు శివప్రసాద్, ఎన్ రామకృష్ణ కృష్ణమూర్తి నాయుడు, సంయుక్త కార్యదర్శులు గొడబ రాంబాబు, రవిశంకర్, రాజశేఖర్, నగేష్ బాబు మరియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగధామం, మధురవాడ యూనిట్ ప్రతినిధి ఆనంద్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలస్టుల అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కింతాడ మదన్, అసోసియేషన్ ప్రతినిధులు మళ్ల త్రినాధ్, నెలరాజు స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ ఎస్ జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు పూతి వెంకట రెడ్డి, కోశాధికారి కేవీ శర్మ, సంయుక్త కార్యదర్శులు బీ ప్రసాద్, రాజశేఖర్, కార్యనిర్వాహక సభ్యుడు జగన్ పాల్గొన్నారు.

# గ్రోయిన్ల మరమ్మత్తులపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలి

## వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షుడు పైడారావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** అనకాపల్లి నియోజకవర్గ రైతుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అనకాపల్లి వ్యవసాయ దారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావుఅన్నారు. నియోజకవర్గంలో గ్రోయిన్లు దెబ్బతిని వ్యవసాయానికి సాగునీరు రాక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. దెబ్బతిన్న గ్రోయిన్ల మరమ్మతులను నీటిపారుదల శాఖ కనీసం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.

స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ నిధులు మంజూరు చేయించి గ్రోయన్ల మరామత్తు పనులు మొదలు పెట్టించాలని పైడారావు కోరారు

నియోజకవర్గంలో సుమారు 6000 ఎకరాల పంట పొలాలు ఈ గ్రోయిన్లపై ఆధారపడి ఉన్నాయని వెంటనే జంగిల్ క్లియరెన్స్ చేయించి ఎల్లయ్య, చెరులోపల నాగులపల్లి తదితర గ్రోయన్ పనులు చేపట్టాలని పైడారావు డిమాండ్ చేశారు

గత ప్రభుత్వంలో ఎన్ని పోరాటాలు చేసిన గ్రోయిన్ల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని కూటమి ప్రభుత్వం వస్తే తమకు న్యాయం జరుగుతుందని రైతులు కూటమి ప్రభుత్వానికి పూర్తి మద్దతు తెలిపారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎంపీ , ఎమ్మెల్యే లు గ్రోయను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు టమాట, కాయగూరలు చిరుధాన్యాలు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా కృషి చేయాలని ప్రజా ప్రతినిధులను వ్యవసాయదారి సంఘ నాయకుడు పైడారావు కోరారు.

## 20న జరిగే సమ్మెలో మున్సిపల్ కార్మికులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** కార్మిక వర్గానికి ప్రమాద కరమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సి ఐ టీ యు) డిమాండ్ చేసింది. మంగళ వారం ఆ యూనియన్ నాయకులు జీ వి ఎం సి జోనల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎం వి ప్రసాద్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్. ఒకే పని చేసే వారికి ఒకే రకమైన వేతనాలు ఇవ్వాలని కోరారు. అంతవరకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కోరారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండీ కాపాడు కొనడానికి ఈ నెల 20 న పెద్ద ఎత్తున సమ్మె కు అఖిల పక్ష కార్మిక సంఘాలూపిలుపునిచ్చాయని తెలియజేశారు. ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఐ టీ యు నాయకులు సి హెచ్ శేషు బాబు, జీ కిరణ్, బి రాంబాబు, డీ సూరిబాబు, రామకృష్ణ, డీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాలూరు శ్యామలాంబ జాతరకు 100 బస్సులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** సాలూరు శ్రీ శ్యామలాంబ అమ్మవారి జాతరకు ఏపీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేసింది. ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు జరగనున్న ఈ జాతర కోసం సుమారు 100 ప్రత్యేక బస్సు సర్వీసులను కేటాయించినట్లు ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ అప్పలనాయుడు వెల్లడించారు. మద్దిలపాలెంలోని సిటీ బస్ డిపోను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరులో జరుగుతున్న శ్రీ మోదకొండమ్మ జాతర కోసం 20 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు తెలిపారు. బస్సులన్నీ మంచి కండిషన్‌లో ఉండేలా చూసి.. రద్దీకి అనుగుణంగా సర్వీసులు నడపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మద్దిలపాలెం డిపోలో ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేశారు. మద్దిలపాలెం డిపో మేనేజర్ అరుణ కుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ బిందు, అసిస్టెంట్ మేనేజర్ మాధురి, స్టేషన్ మేనేజర్ మూర్తి, సూపర్‌వైజర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ట్విట్టర్‌తో సిహెచ్‌ఓల నిరసన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సిహెచ్ఓ) ల సమ్మె 16 వ రోజు లో భాగంగా సోమవారం నెహ్రూ చౌక్ ఎస్‌బిఐ వద్ద నిరసన శిబిరంలో రాష్ట్ర ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లతో పాటు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ లకు వై సోషల్ మీడియా వేదిక “ట్విట్టర్” (ఎక్స్) ద్వారా తమ విన్నపాన్ని తెలియజేస్తూ క్యాంపెయిన్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు వెంటనే చొరవ తీసుకుని సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని సిఐటియు జిల్లా కోశాధికారి, ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ వి వి శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి చర్చలు జరిపి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. సి హెచ్ ఓ లను ఆరేళ్లకే పర్మినెంట్ చేస్తామని, ఉద్యోగ భద్రత, అందరు ఉద్యోగులతో సమానంగా వేతనం, జాబ్ చార్ట్ తదితర డిమాండ్లు పట్ల ప్రభుత్వం నెరవేర్చే దిశగా ముందుకెళ్లాలని కోరారు. సమ్మెతో ఇప్పటికే పల్లెల్లో ప్రజలు ప్రభుత్వ వైద్యానికి దూరం అయ్యారని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సిహెచ్ ఓ ల్ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవాని, యమున, రేవతి, నూకాలమ్మ, లక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాంపుకు గవరపాలెం విద్యార్థులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** విశాఖపట్నం ఏవిఎన్ కాలేజీలో ఈనెల 13 నుండి 23 వరకు జరుగు ఎన్ సిసి, ఏ టి సి –1 క్యాంపు కు స్థానిక జీవీఎంసీ గవరపాలెం హై స్కూల్ కీ చెందిన 50 మంద ఎన్సిసి క్యాడేట్స్ శిక్షణకు ఎంపికయ్యారని హై స్కూల్ ఎన్సిసి అధికారి కాంద్రేగుల జనార్దనరావు, ప్రధానోపాధ్యాయులు ఏ సూర్యనారాయణ తెలిపారు. జనార్దన్ మాట్లాడుతూ ఈ పాఠశాల లో 1957 లో ఎన్సిసి నేవెల్ యూనిట్ ప్రారంభించారని నాటి నుండి నేటి వరకు వేలమంది విద్యార్థులు ఎన్సిసిలో లో శిక్షణ పొంది సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్ర, కేంద్ర సంస్థల్లో ఉన్నత విద్యా, ఉద్యోగాలు పొందా రని తెలిపారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వీరికి రెండు సంత్సరాలు ట్రైనింగ్ ఉంటుందని తరువాత ఎగ్జామ్ నిర్వహించి ఏ సర్టిఫికెట్ ఇస్తారని ఈ సర్టిఫికెట్ ద్వారా విద్యార్థుల కు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వి నారాయణ రావు, పి కృష్ణ కిషోర్, పి భాస్కర్ రావు పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ



**వి.మాడుగుల, (విశాఖసమాచారమ్):–** కేజేపురం జంక్షన్లో ఉచిత పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గం వరకు కేజేపురం జంక్షన్ లో గల సంతోషిమాత ఆలయం ప్రాంగణంలో ప్రయాణికులకు, బాటసారిలకు ఉచిత మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆలయ చైర్మన్ కాళ్ళ అమ్మ తల్లి నాయుడు తెలిపారు. ఈ వేసవిలో దాహార్తిని తీర్చడానికి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అలాగే సంతోషిమాత ఆలయంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు అమ్మ తల్లి నాయుడు తెలిపారు. సంతోషిమాత ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని తల్లి దీవెనలు పొందాలని కోరారు.

2nd pages11.qxd 5/13/2025 8:09 PM Page 8



# డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం తుది జట్టును ప్రకటించిన ఆసీస్




**ఇంటర్నెట్ డెస్క్:** లార్డ్స్ వేదికగా జూన్ 11 నుంచి 15 మధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్) ఫైనల్ జరగనుంది. ఈ పోరులో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తలపడనున్నాయి. దక్షిణాఫ్రికా 12 టెస్ట్‌ల్లో 8 విజయాలతో 69.44 పాయింట్లతో అగ్రస్థానంలో, ఆస్ట్రేలియా 19 మ్యాచ్‌ల్లో 13 విజయాలతో 67.54 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తుది పోరుకు అర్హత సాధించాయి. ఈ నేపథ్యంలో ఫైనల్‌లో పాల్గొనబోయే ఆసీస్ తుదిజట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

శస్త్రచికిత్స తర్వాత కామెరూన్ గ్రీన్ టెస్ట్ జట్టులోకి తిరిగివచ్చాడు. స్పిన్నర్ మ్యాట్ కునెమన్ కూడా తుదిజట్టులో స్థానం దక్కించుకున్నాడు. బ్రెండన్ డగెట్ ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. గాయాల వల్ల పాట్ కమిన్స్ , హేజిల్‌వుడ్ శ్రీలంక పర్యటన, ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్నారు. తర్వాత కోలుకొని ఐపీఎల్‌లో పాల్గొన్నారు. ఇప్పుడు తిరిగి ఆసీస్ జట్టులోకి వచ్చారు.

ఆస్ట్రేలియా జట్టు: పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మ్యాట్ కునెమన్, మార్నస్ లబుషేన్, నాథన్ లైయన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్. ట్రావెలింగ్ రిజర్వ్: బ్రెండన్ డగెట్.

# విశాఖ సమాచారమ్ కథనానికి స్పందన

## " రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు" వార్తకు స్పందించిన పంచాయతీ యంత్రాంగం



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని తైపురం గ్రామం లో గత శుక్రవారం విశాఖ సమాచారమ్ దినపత్రిక లో వచ్చిన రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు" కథనానికి పంచాయతీ యంత్రాంగం స్పందించింది. గ్రామంలో మురుగు నీరు ప్రవాహం సమస్య కథనం జిల్లా పంచాయితీ అధికారిణి దృష్టి రావడం తో ఆమె తక్షణమే బుచ్చయ్యపేట ఎంపీడీఓ విజయలక్ష్మి, ఈఓపి ఆర్డీ విజయలక్ష్మి కు ఆదేశాలు ఇవ్వడం తో హుటాహుటిన పంచాయితీ కార్యదర్శి స్పందించి తక్షణ చర్యలు కు ఉపక్రమించారు. ఈ సమస్య పై ఆయన దినపత్రిక విలేకరి కి వివరణ ఇచ్చారు. గ్రామ పంచాయతీలో ఎగువ కాలనీలో డ్రైనేజీ కాలువలు లేవని, అందరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వాడుక నీరు రోడ్లపైకి వదలరాదని గతంలో అనేకసార్లు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. శనివారం రాత్రి కూడా గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ తో కలిసి నిధుల లభ్యతను బట్టి డ్రైనేజీ కాలువలు ప్రాధాన్యత క్రమంలో నిర్మించబడతాయని అంతవరకు ప్రజలందరూ ఇంకుడు గుంతలు నిర్మించుకొని వాడుక నీటిని రోడ్లపైకి వదల రాదని, ఇంకుడు గుంతలు ఉన్నవారు వాటిని ఉపయోగించాలని అవగాహన కల్పించామని తెలిపారు.

గ్రామంలో అపారశుధ్యం కి కారణమైన వారికి నోటీసులు అందజేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలియజేశారు. గ్రామం లో డ్రైనేజి కాలువ, ఇంకుడు గుంతలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారో కొన్ని రోజులు వేచి చూడాలి మరి.

# కోహ్లీ అప్పుడే రిటైర్ అవుదామనుకున్నాడు కానీ



**ఇంటర్నెట్ డెస్క్:** విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు సోమవారం వీడ్కోలు పలికాడు. ఈమేరకు ఇన్‌స్టాగ్రాంలో భావోద్వేగపూరిత సందేశాన్ని రాశాడు. కొన్ని రోజుల ముందే మే 7న రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. నిజానికి అదేరోజు విరాట్ కూడా తన వీడ్కోలు విషయాన్ని సామాజిక మాధ్యమ వేదికగా చెబుదామనుకున్నాడట. కానీ... ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నందున కొన్ని రోజులు ఆగమని బీసీసీఐ , కోహ్లీకి సూచించిందని సమాచారం.

భారత్, పాకిస్థాన్‌ల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ, సెలక్టర్లకు సమాచారం ఇచ్చి, తన రిటైర్‌మెంట్ విషయాన్ని సోషల్ మీడియాలో కోహ్లీ వెల్లడించాడని తెలుస్తోంది. తన కుటుంబంతో మరింత సమయం గడిపేందుకే విరాట్ కోహ్లీ ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తోంది. గత ఏడాదిగా కోహ్లీ తరచూ ఇంగ్లండ్‌కు తన భార్య అనుష్క శర్మ, కూతురు వామిక, కొడుకు అకాయ్‌ను కలిసేందుకు వెళుతున్నాడు.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ 1-3 తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. ఈనేపథ్యంలో బీసీసీఐ కొన్ని కఠిన నియమాలు అమల్లోకి తీసుకొచ్చింది. విదేశీ పర్యటనలప్పుడు ఆటగాళ్లతో పాటు వాళ్ల కుటుంబసభ్యులు గడిపే రోజుల్ని కుదించింది. ఈ నిర్ణయంపై అప్పట్లోనే కోహ్లీ బహిరంగంగా తన అసంతృప్తిని వెల్లడించాడు. 'కుటుంబం పాత్ర గురించి జనాలకు వివరించడం చాలా కష్టం. ప్రతిసారీ నా గదిలోకి ఒంటరిగా వెళ్లి కూర్చోవడం నాకు ఇష్టం ఉండదు. క్రికెట్‌లో గడ్డు పరిస్థితులు ఎదురైనప్పుడు, ఆ సమయంలో కుటుంబంతో కాసేపు గడిపితే మరింత బాధ్యతగా తిరిగి పుంజుకోవచ్చు. నేను వీలైనప్పుడల్లా బయటకు వెళ్లి కుటుంబంతో కాలం గడిపే అవకాశాన్ని వదులుకోను' అని అప్పుడు కోహ్లీ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు సోమవారం వీడ్కోలు పలికాడు. ఈమేరకు ఇన్‌స్టాగ్రాంలో భావోద్వేగపూరిత సందేశాన్ని రాశాడు. కొన్ని రోజుల ముందే మే 7న రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. నిజానికి అదేరోజు విరాట్ కూడా తన వీడ్కోలు విషయాన్ని సామాజిక మాధ్యమ వేదికగా చెబుదామనుకున్నాడట. కానీ... ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నందున కొన్ని రోజులు ఆగమని బీసీసీఐ , కోహ్లీకి సూచించిందని సమాచారం.

భారత్, పాకిస్థాన్‌ల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ, సెలక్టర్లకు సమాచారం ఇచ్చి, తన రిటైర్‌మెంట్ విషయాన్ని సోమవారం సోషల్‌మీడియాలో కోహ్లీ వెల్లడించాడని తెలుస్తోంది. తన కుటుంబంతో మరింత సమయం గడిపేందుకే విరాట్ కోహ్లీ ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తోంది. గత ఏడాదిగా కోహ్లీ తరచూ ఇంగ్లండ్‌కు తన భార్య అనుష్క శర్మ, కూతురు వామిక, కొడుకు అకాయ్‌ను కలిసేందుకు వెళుతున్నాడు.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ 1-3 తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. ఈనేపథ్యంలో బీసీసీఐ కొన్ని కఠిన నియమాలు అమల్లోకి తీసుకొచ్చింది. విదేశీ పర్యటనలప్పుడు ఆటగాళ్లతో పాటు వాళ్ల కుటుంబసభ్యులు గడిపే రోజుల్ని కుదించింది. ఈ నిర్ణయంపై అప్పట్లోనే కోహ్లీ బహిరంగంగా తన అసంతృప్తిని వెల్లడించాడు. 'కుటుంబం పాత్ర గురించి జనాలకు వివరించడం చాలా కష్టం. ప్రతిసారీ నా గదిలోకి ఒంటరిగా వెళ్లి కూర్చోవడం నాకు ఇష్టం ఉండదు. క్రికెట్‌లో గడ్డు పరిస్థితులు ఎదురైనప్పుడు, ఆ సమయంలో కుటుంబంతో కాసేపు గడిపితే మరింత బాధ్యతగా తిరిగి పుంజుకోవచ్చు. నేను వీలైనప్పుడల్లా బయటకు వెళ్లి కుటుంబంతో కాలం గడిపే అవకాశాన్ని వదులుకోను' అని అప్పుడు కోహ్లీ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు.

# సి.వి. సర్వేశ్వర శర్మకు గౌరవ ఫెలోషిప్



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** శాస్త్ర సాంకేతిక రంగాలలో విశేషమైన కృషి మరియు నిరంతర అంకితభావానికి గుర్తింపుగా డాక్టర్ సి.వి. సర్వేశ్వర శర్మకు సైన్స్, టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ అకాడమీ గౌరవ ఫెలోషిప్‌ను ప్రదానం చేసింది.

స్థానిక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలోని వివేకానంద ఆడిటోరియంలో మే 11న జరిగిన అకాడమీ వార్షిక సమావేశంలో పద్మవిభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డి ఈ గౌరవ పత్రాన్ని సర్వేశ్వర శర్మకు అందజేశారు. ఈ గౌరవ ప్రదానోత్సవ సభలో పాల్గొన్న ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ సర్వేశ్వర శర్మను అభినందించారు.

# సాయి భక్తురాలు పద్మావతి ఆశీస్సులు పొందిన విశాఖ సమాచారమ్ సీఈఓ మరియు సిబ్బంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో గుంటూరుకు చెందిన సాయి భక్తురాలు కామినేని వెంకట పద్మావతిని విశాఖ సమాచారమ్ దినపత్రిక సీఈవో వంశీ చక్రధర్, లోకేష్ డా.పివి రామ్‌లు. మర్యాద పూర్వకంగా కలిసారు. ఈమె చాలా కాలంగా సాయి భగవానుని యొక్క పారాయణం చేస్తూ, అనేక మందికి సాయి మార్గంలో నడిపిస్తుంటారు. చెక్కతో తయారు చేసిన 5000 పాదుకలను సాయి భక్తులకు పంపిణీ చేశారు. పుణ్యక్షేత్రాలు సందర్శించి పేద భక్తులకు వస్త్ర దానం చేస్తుంటారు. అంధ విద్యార్థులను ప్రతీ సంవత్సరం షిర్డీ తీసుకొని వెళ్ళుతుంటారు. సాయి సన్నిధిలో సేవలు చేయడం నా పూర్వజన్మ సుకృతమని పద్మావతి తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** శివాజీపాలెంలో కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవంలో బాగంగా మంగళవారం జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజా దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయంలో ప్రత్యేకమైన పూజ నిర్వహించారు. అమ్మవారికి పసుపు కుంకుమతో పాటు చీర సారే సమర్పించారు. అనంతరం కృష్ణ సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యక్రమంలో ఆలయ కమిటీతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేమ పండుగ చేసేందుకు వస్తున్నాం


ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి

ప్రేమకథలతో సినీ ప్రియులను ఆకట్టుకుంటున్న కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్. ప్రస్తుతం ఆయన, కథానాయిక కృతిశెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ (ఎల్‌ఐకె). రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో విఘ్నేశ్ శివన్ తెరకెక్కిస్తున్నారు. రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా సెప్టెంబరు 18న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను పంచుకుంది చిత్రబృందం. "ప్రేమ పండుగ చేసేందుకు మీ ముందుకు వస్తున్నాం" అనే వ్యాఖ్యను జోడించింది. ప్రేమకోసం కొత్తరకమైన మొబైల్ గ్యాడ్జెట్‌ను ఉపయోగించి 2035 సంవత్సరం వరకు ట్రావెల్ చేసే వ్యక్తి పాత్రలో కనిపించనున్నారు ప్రదీప్. ఈ సినిమాలో ఎస్‌జే సూర్య, యోగిబాబు, గౌరి కిషన్, సీమాన్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# నాన్నా చెప్పరు... నేనూ చెప్పను


అదితి

అగ్ర దర్శకుడు శంకర్ కుమార్తె అదితి శంకర్ తమిళంలో కథానాయికగా పరిచయమై అక్కడ వరుసగా సినిమాలు చేస్తున్నారు. 'భైరవం' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ కథానాయకులుగా... విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా అదితి శంకర్ సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

'తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పట్నుంచో ఉండేది. రామోజీ ఫిల్మ్‌సిటీతోపాటు తెలుగు రాష్ట్రాల్లో మా నాన్న ఎక్కడ చిత్రీకరణలు చేసినా, ఆయనతో కలిసి వచ్చేదాన్ని. నా సినిమా కోసం ఇక్కడికి వచ్చి చిత్రీకరణలో పాల్గొంటానని అప్పట్లో అస్సలు ఊహించలేదు. తెలుగు నుంచి అవకాశం రావడంతో నా కల నిజమైన అనుభూతి కలిగింది. తమిళంలో చేసిన తొలి సినిమాని దర్శకుడు విజయ్ కనకమేడల చూశారట. 'భైరవం'లోని పాత్రకి నేనైతే బాగుంటానని ఆయన నమ్మారు. ఆయనే ఫోన్ చేసి ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పారు".

"నా వ్యక్తిత్వానికి దగ్గరగా ఉండే పాత్రలోనే నేను కనిపిస్తా. ధైర్యం, నిజాయతీ, ఉత్సాహం మేళవింపుతో కూడిన పాత్ర అది. సినిమాలోని కథ, అందులో పాత్ర బాగుందంటే కచ్చితంగా నటిస్తా. ఈ సినిమా విషయంలో ఆ రెండూ సంతృప్తినివ్వడంతో మరో మాట లేకుండా నటించడానికి అంగీకారం తెలిపా. భాష పరంగానే అడ్డంకులు ఎదురవుతాయేమో అనుకున్నా. కానీ మా దర్శకుడు విజయ్, రచయిత సత్య చాలా సాయం చేశారు. పైపెచ్చు ఇందులో ముగ్గురు కథానాయకులూ తమిళం బాగా మాట్లాడతారు. దాంతో ఈ సినిమా ప్రయాణం నాకు మరింత సౌకర్యంగా అనిపించింది.

"మంచు మనోజ్ నాకు ముందే తెలుసు. ఆయన తొలి రోజు సెట్‌కి వచ్చి 'ఇక్కడేం చేస్తున్నావ్' అని అడిగారు. ఇందులో నేను నటిస్తున్నానని చెప్పా. ఆయనతో ఇలా సరదా సరదాగా ఉండేది సెట్‌లో వాతావరణం. నాకు డ్యాన్స్ అంటే ఇష్టం. ఇందులో డ్యాన్స్‌కి ప్రాధాన్యమున్న రెండు పాటలు ఉన్నాయి. ఆ రెండూ నాకు ఇష్టమైనవే. శ్రీచరణ్ సంగీతం చాలా బాగుంది".

"దర్శకుడు శంకర్ కూతురు అనే గుర్తింపుని ఓ గౌరవంగా భావిస్తాను కానీ, అది నాపై ఒత్తిడి పెంచుతుందని ఎప్పుడూ అనుకోను. మా నాన్నకి నేను చేస్తున్న సినిమాల గురించి ఏమీ తెలియదు. ఆయన సినిమాలతోనే ఆయన బిజీగా ఉంటారు. ఆయన సినిమాలకి సంబంధించిన విశేషాలు కూడా మాకు అస్సలు చెప్పరు. సినిమాని ఓ పసిపాపలా జాగ్రత్తగా చూసుకుంటుంటారు. అయితే, నా సినిమాల్ని మాత్రం నాన్న తప్పకుండా చూడాల్సిందే. ఆయనకి మరో ఆప్షన్ లేదంతే (నవ్వుతూ). చూడకపోతే ఫైట్ చేస్తుంటా. నేను చేసే సినిమాలకి సంబంధించిన ప్రతి విషయాన్నీ మా అమ్మకి చెబుతుంటాను. నాకు చారిత్రక కథలన్నా, పీరియాడిక్ చిత్రాలన్నా ఎంతో ఇష్టం. సవాళ్లు ఎదుర్కొనే మహిళ పాత్రలో నటించడమన్నా ఇష్టమే. నటిగా ఈ ప్రయాణంలో చాలా సవాళ్లే ఉన్నాయి కానీ, అవన్నీ మంచి అనుభవాల్నే పంచుతున్నాయి".

# యాంటీ డ్రోన్‌తో 'కొండ'కు భద్రత

- తిరుమలపై తరచూ ఎగురుతున్న డ్రోన్లు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి





తిరుమల: హిందువుల ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల గగనతల భద్రతను పటిష్ఠం చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రస్తుత తరుణంలో డ్రోన్లు అగ్ర దేశాలనూ కలవరపెడుతున్నాయి. ఈ చిన్న పరికరం పెనువిధ్వంసాన్ని సృష్టిస్తోంది. ఈ డ్రోన్లను నిలువరించే వ్యవస్థ శ్రీవారి సన్నిధిలో లేకపోవడం ఆందోళనకరం.

గత ప్రభుత్వంలో కొండపై డ్రోన్లు పట్టుబడిన ప్రతిసారీ యాంటీ డ్రోన్ టెక్నాలజీ తెస్తామంటూ అప్పటి పాలకులు ఊదరగొట్టారు. తితిదే సీవీఎస్‌ఓగా పనిచేసిన అధికారి శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వాడకాన్ని నిలువరించేందుకు బెంగళూరులోని భెల్ తయారు చేసిన అత్యాధునిక నేవల్ యాంటీ డ్రోన్ సిస్టమ్(ఎన్‌ఏడీఎస్) కొనుగోలు చేసి, ఏర్పాటు చేస్తామన్నారు. రూ.కోట్ల విలువైన ఆ పరికరాన్ని అందించే దాత కోసం సంప్రదిస్తున్నట్లు తెలిపారు. కొంతకాలానికి ఆ ప్రతిపాదన పక్కన పెట్టారు. ప్రస్తుతం డీఆర్‌డీఓ ఛైర్మన్‌గా పనిచేసిన డా.సతీష్‌రెడ్డి ఏపీకి శాస్త్రసాంకేతిక సలహాదారుగా ఉన్నారు. ఆయన సూచనలతో తిరుమలలో రక్షణ వ్యవస్థ బలోపేతంపై దృష్టి సారించాలి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు సైతం యాంటీ డ్రోన్ సాంకేతికతను త్వరలోనే తీసుకొస్తామన్నారు. తిరుమలపై విమానాలు, డ్రోన్లు ఎగరకుండా 'నో ఫ్లై జోన్'గా ప్రకటించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ఇటీవల లేఖ సైతం రాశారు.

కొండపై డ్రోన్లు ఎగురవేసిన ఘటనలు ఇలా..

2023 జనవరిలో తిరుమలలో ఐఓసీఎల్ గ్యాస్ ప్లాంట్ సర్వేకు వచ్చిన కొందరు డ్రోన్‌తో శ్రీవారి ఆలయాన్ని, మాడ వీధులను చిత్రీకరించారు. 2024 జనవరిలో హరియాణాకు చెందిన దినేష్ 53వ మలుపు వద్ద డ్రోన్ ఎగురవేసి శ్రీవారి మోకాలు మెట్టు, నడక మార్గం, అటవీ ప్రాంతాన్ని చిత్రీకరించాడు. ఇటీవల రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ శ్రీవారి ఆలయాన్ని, మాడ వీధులు, అఖిలాండం వరకు చిత్రీకరించాడు. ఇలా జరిగినప్పుడల్లా స్థానికులు విజిలెన్స్ అధికారులకు తెలపడం.. వారొచ్చి డ్రోన్లు స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది. అదే యాంటీ డ్రోన్ సాంకేతికత అందిపుచ్చుకుంటే డ్రోన్ ఎగిరే అవకాశమే ఉండదు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com